నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

కర్నూలు | నంద్యాల

గురువారం | 03 ఏప్రిల్ 2025 | పేజీలు 8





### శ్రీ చౌడేశ్వరీ అమ్మవారి సన్నిధిలో
# మంత్రి సత్యకుమార్ యాదవ్

- అమ్మవారిని దర్శించుకొని పూజలు నిర్వహించిన మంత్రి

**బనగానపల్లెరూరల్,న్యూస్‌:** శ్రీ చౌడేశ్వరీ దేవి దేవస్థానం నందు జ్యోతి ఉత్సవాల సందర్భంగా బుధవారం నాడు ఉదయం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖా మాత్యులు సత్యకుమార్ యాదవ్ చౌడేశ్వరీ అమ్మవారిని దర్శించుకొని కుంకుమార్చన చేశారు. వారికి ఆలయ అసిస్టెంట్ కమీషనర్ కామేశ్వరమ్మ , మాజీ ఛైర్మెన్ కుమార్ రెడ్డి, ఆలయ అర్చకులు ఆలయ మర్యాదలతో సత్కరించి తీర్థప్రసాదాలను అందజేశారు.


అమ్మవారి సన్నిధిలో మంత్రి సత్యకుమార్ యాదవ్


పౌర విమానశాఖ మంత్రిని కలిసిన మంత్రి టిజి.భరత్

### కర్నూలు - విజయవాడ మధ్య
# విమాన సర్వీసులు ప్రారంభించండి

**పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడును కోరిన రాష్ట్ర మంత్రి టి.జి భరత్**

**కర్నూలు, మేజర్ న్యూస్ :** కర్నూలు నుండి విజయవాడకు విమాన సర్వీసులు ప్రారంభించాలని పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడును కోరినట్లు రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టి.జి భరత్ తెలిపారు. ఢిల్లీలో కేంద్ర మంత్రిని కలిసి కర్నూలు-విజయవాడ విమాన సౌకర్యంపై చర్చించినట్లు పేర్కొన్నారు. ఈ విషయంపై సంబంధిత అధికారులతో సంప్రదింపులు జరుపుతున్నానని కేంద్ర మంత్రి తెలిపినట్లు టి.జి భరత్ చెప్పారు.త్వరలోనే దీనికి సంబంధించి అడుగులు పడే అవకాశం ఉందని చెప్పారన్నారు. మిగతా 2లో

### 300 పశువుల
# నీటితొట్టెల నిర్మాణం

- పశువులు, మూగ జీవాల కోసం
- జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా

**కర్నూలు, మేజర్ న్యూస్ ప్రతినిధి :** వేసవి కాలంలోపశువులు, మూగ జీవాల దాహార్తి తీర్చేందుకు 300 పశువుల నీటి తొట్టెలను నిర్మిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా తెలిపారు.బుధవారం కర్నూలు మండలం దిన్నెదేవరపాడు గ్రామ శివార్లలో పశువుల నీటి తొట్టె నిర్మాణానికి జిల్లా కలెక్టర్, కోడుమూరు ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి కలిసి భూమి పూజ నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వేసవి కాలంలో గ్రామాల్లో పశువులు, గొర్రెలు, మేకలు తదితర మూగ జీవాలకు తాగునీటి కోసం ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా నీటి తొట్టెలనునిర్మిస్తోందని, ఇందులో భాగంగా జిల్లాలో 300 నీటి తొట్టెల నిర్మాణాలు చేపడుతున్నామని తెలిపారు.ఒక్కొక్క నీటి తొట్టె కు 34 వేల రూపాయలు ఖర్చు అవుతుందన్నారు. మిగతా 2లో


నీటి తొట్టెల నిర్మాణానికి భూమి పూజ చేస్తున్న కలెక్టర్ రంజిత్ భాష, కోడుమూరు ఎమ్మెల్యే దస్తగిరి

# జాతీయ రహదారి నిర్మాణానికి సహకరించండి

- మూడు రోజుల్లో సమస్యలు పరిష్కరించాలని ఆదేశాలు

**పాములపాడు, మేజర్ న్యూస్ :** జాతీయ రహదారి 340 సి నిర్మాణంలో తలెత్తిన భూసేకరణ ఇతర సమస్యలను పరిష్కరించి పెండింగ్లో ఉన్న రహదారి నిర్మాణం పనులు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ రాజకుమారి, అన్నారు రహదారి పనుల్లో తలెత్తిన అడ్డంకులపై జిల్లా ఎస్పీ ఆధిరాజ్ సింగ్ రాణా, జాయింట్ కలెక్టర్ విష్ణు చరణ్‌లతో కలిసి రహదారి నిర్మాణం పనులు పూర్తయ్యేందుకు బుధవారం మండల పరిధిలోని మిగతా 2లో


రైతులతో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్

### గతం ఘనం..
# ప్రస్తుతం అధ్వాన్నం

**నంద్యాల, మేజర్న్యూస్ బ్యూరో :** జిల్లా కేంద్రంలోని స్పెషల్ గ్రేడ్ మున్సిపాలిటి నంద్యాల గతం ఘనంగా కనిపిస్తున్నా.. ప్రస్తుతం పన్నుల వసూలులో ఆధ్వాన్నంగా మారిపోయింది. మున్సిపాలిటిలకు ప్రధాన ఆధాయ వనరైన ఇంటి పన్నుల వసూలులో రాష్ట్రంలో నంద్యాల మిగతా 2లో







- పన్నుల వసూలులో ఏడాదికేడాది దిగజారిపోతున్న నంద్యాల మున్సిపాలిటీ
- అస్తవ్యస్తంగా మున్సిపల్ రెవెన్యూ విభాగం
- కోర్టు కేసుల బకాయిలు రూ.5 కోట్ల పైమాటే
- వెయ్యికి పైగా డబుల్ అసెస్మెంట్లు
- అంతే స్థాయిలో గుర్తించని పన్నులు
- ఐదు వందలకు పైగా రోడ్డు విస్తరణ పన్నులు
- వైఎస్సార్‌నగర్‌లో పట్టాల సమస్య

### సమస్యల పై గళమెత్తిన
# ఉపాధ్యాయ సంఘాలు

- నల్లరిబ్బన్లు ధరించి మోకాళ్ల పై నిరసన తెలిపిన ఫ్యాప్టో నాయకులు
- కలెక్టరేట్ వద్ద మూడు గంటల పాటు నిరసన
- పరిష్కరించేంతవరకు పోరాటాలు ఉధృతం చేస్తామని హెచ్చరిక



కలెక్టరేట్ వద్ద నిరసన చేస్తున్న ఫ్యాప్టో నాయకులు

### నేడు కర్నూలుకు
# వైయస్ జగన్



**కర్నూలు, మేజర్ న్యూస్ :**
రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి, వైయస్సార్ సిపి అధ్యక్షుడు వైయస్ జగన్మోహన్ రెడ్డి నేడు కర్నూలుకు రానున్నారు. అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ మాజీ చైర్మన్ కోట్ల హర్షవర్ధన్‌రెడ్డి కుమార్తె వివాహ రిసెప్షన్ కు హాజరయ్యేందుకు ఆయన కర్నూలుకు వస్తున్నారు. స్థానిక జిఆర్‌సి కన్వెన్షన్ సెంటర్లో వధూవరులను జగన్మోహన్‌రెడ్డి ఆశీర్వదించనున్నారు. ఆయనకు స్వాగతం పలి కేందుకు జిల్లా వైసీపీ ఏర్పాట్లు చేసింది.

**NANDYAL MUNICIPALITY**

e-procurement Tender Notice No.01/2025-26/E1, Dt :02.04.2025

మున్సిపల్ సాధారణ మరియు ప్రభుత్వం వారి నిధులతో రూ.117.40 లక్షలతో 14 పనులకు అర్హులైన కాంట్రాక్టర్ల నుంచి టెండర్లు స్వీకరించబడును. వివరాలకు e-procurement.gov.in నుండి పొందగలరు.

కమీషనరు,
నంద్యాల పురపాలకసంఘం.

# 300 పశువుల నీటి తొట్టెల నిర్మాణం

(మొదటి పేజి తరువాయి)

ఉపాధిహామీనిధులతో వీటిని నిర్మిస్తున్నామని, ఏప్రిల్ 10 వ తేది లోపు వీటి నిర్మాణాలను పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని, తద్వారా వేసవిలో వీటిని సంపూర్ణంగా వినియోగించేందుకు అవకాశం ఉంటుందని జిల్లా కలెక్టర్ డ్వామా పిడిని ఆదేశించారు. కోడుమూరు ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి మాట్లాడుతూ ఉపాధి హామీ పథకం కింద సీసీ రోడ్లు, నీటి సంరక్షణ పనులతో పాటు వేసవి కాలంలో మూగజీవాలకు తాగునీటి ఇబ్బందులు తలెత్తకుండా పశువుల దాహం తీర్చడానికి ప్రభుత్వం నీటి తొట్టె లను ఏర్పాటు చేయడం సంతోషకరమని పేర్కొన్నారు.కార్యక్రమంలో డ్వామా పిడి వెంకట రమణయ్య, కర్నూల్ రూరల్ తహసిల్దార్ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## కర్నూలు - విజయవాడ మధ్య విమాన సర్వీసులు ప్రారంభించండి

కర్నూలు – విజయవాడ విమాన సౌకర్యం కల్పించేందుకు కేంద్ర మంత్రి ఎంతో కృషి చేస్తున్నారన్నారు. ఓర్వకల్లు ఇండస్ట్రియల్ హబ్‌లో పరిశ్రమలను ఏర్పాటు చేసేందుకు తమ ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. ఇక్కడ అన్ని రకాల పరిశ్రమలు పెట్టేందుకు అనుకూలమైన పరిస్థితులు ఉన్నాయని ఆయన తెలిపారు. విమాన సర్వీసు కూడా అందుబాటులోకి వస్తే పారిశ్రామికవేత్తల రాకపోకలకు సౌకర్యంగా ఉంటుందన్నారు.

# సర్వేలో భూములు తక్కువ వస్తే ఆందోళన చెందవద్దు



రికార్డులను పరిశీలిస్తున్న ఆదోని సబ్ కలెక్టర్ మౌర్యభరధ్వాజ్

**గోనెగండ్ల, మేజర్ న్యూస్ :** భూములను సర్వే చేసే సమయంలో ఒకరికి తక్కువ భూమి మరోకరికి ఎక్కువ భూమి వచ్చిందని రైతులు ఆందోళన పడవలసిన అవసరం లేదని అన్నింటిని సరిచేస్తామని ఆదోని సబ్ కలెక్టర్ మౌర్యభరద్వాజ్ అన్నారు. బుధవారం మండల కేంద్రమైన గోనెగండ్లలోని జరుగుతున్న భూ రీసర్వే పనులకు ఆయన పరిశీలించేందుకు వచ్చారు. రికార్డులను తనిఖీ చేశారు. విధులకు ఆలస్యంగా వచ్చిన ఉద్యోగుల పై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భూములను సర్వే సమయంలో కొంత ఎక్కువ తక్కువ వచ్చి నట్లు సమస్య మా దృష్టికి తీసుకువస్తే ఆ సమస్యను తప్పక పరిష్కరిస్తామని ఆయన హామీ ఇచ్చారు. ప్రజల నుంచి సమస్యల దరఖాస్తులను స్వీకరించారు. ఈ కార్యక్రమం లో తహసీల్దార్ కుమారస్వామి, పలు గ్రామాల వీఆర్ ఓలు, సర్వేయర్లు పాల్గొన్నారు.

# రీసర్వేను తనిఖీ చేసిన మండల సర్వేయర్

**సి.బెళగల్ మేజర్ న్యూస్ :** మండలంలో నిర్వహించిన భూ రీసర్వే చివరిదశకు చేరడంతో మండల అధికారులు రీసర్వే క్రమాన్ని తనిఖీ చేశారు.అందులో భాగంగా బుధవారం మండల సర్వేయర్ నాగభూషణం సి. బెళగల్ రెవిన్యూ గ్రామ సర్వే నెంబర్ 522 బ్లాక్ నెంబర్ 06లో నిర్వహిస్తున్న రీ సర్వే ను తనిఖీ చేశారు. అనంతరం అయన మాట్లాడుతూ మండలంలో భూ రీ సర్వే చివరి దశకు చేరిదని సర్వే లో రైతులకు ముందస్తు సమాచారం ఇస్తు వారి అనుమతి,అధీనంలో సర్వే నిర్వహిస్తున్నారన్నారు. సర్వ్ ఎలాంటి సమస్యలు తలేతలేదని తెలిపారు. రీ సర్వేను పకడ్బందీగా వీఎస్ లు నిర్వహించారని తెలిపారు.

# జాతీయ రహదారి నిర్మాణానికి సహకరించండి

(మొదటి పేజి తరువాయి)

ఎర్రగుడూరు రుద్రవరం జూటూరు పాములపాడు కిష్టారావుపేట గ్రామాలలో నిర్మిస్తున్న జాతీయ రహదారి పనులను కలెక్టర్ పరిశీలించారు. ఎర్ర గూడూరు గ్రామంలో నిర్మిస్తున్న అండర్పాస్ బ్రిడ్జి పనులు ప్రారంభించాలనిఅధికారులను ఆదేశించారు పాములపాడు లోని శ్రీశారద విద్యానికేతన్ హై స్కూల్ యాజమాన్యంతో చర్చించారు. పాములపాడు శివార్లలో నిర్మిస్తున్న అండర్పాస్ బ్రిడ్జి వద్ద సర్వీస్‌రోడ్లుఏర్పాటు చేయాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు పాములపాడు రుద్రవరం గ్రామాల శివార్లలో ఉన్న జెరూశైలం శాల నిర్వాహకులతో కలెక్టర్ మాట్లాడారు కోర్టులో ప్రభుత్వానికి అనుకూలంగా జడ్జిమెంట్ వచ్చిందని నిర్వాహకులు హైవే అధికారులు సూచించిన మేరకు స్వచ్ఛందంగా రహదారికి అడ్డుగా ఉన్న నిర్మాణాలను మూడు రోజుల్లో తొలగించి సహకరించాలని కోరారు లేనిపక్షంలో శనివారం రోజున అధికారులు అడ్డుగా ఉన్న వాటిని తొలగించి రోడ్డు నిర్మాణం చేపట్టాలని అధికారులను ఆదేశించారు అలాగే కృష్ణరావుపేట గ్రామంలోని సుంకులమ్మ దేవాలయం తొల



గించాలని గ్రామస్తులను కలెక్టర్ కోరారు దీంతో సుంకులమ్మ దేవాలయంకమిటీ సభ్యులు నూతనంగా దేవాలయం నిర్మించి ఇవ్వాలని కోరారు ప్రభుత్వ స్థలాల్లో నిర్మించిన వాటికి పరిహారం రాదని కలెక్టర్ తెలిపారు కలెక్టర్ వెంట , నేషనల్ హైవే పిడి పద్మ,ఆర్డీవో నాగలక్ష్మి, డి.ఎస్.పి రామాంజి నాయక్, సీఐ సురేష్ కుమార్ రెడ్డి, ఎస్సై సురేష్ బాబు,తహసిల్దార్ సుభద్రమ్మ, ఎంపీడీవో చంద్రశేఖర్, ఏవో పనిశ్వర్ రెడ్డి, పోలీస్ సిబ్బంది రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

# సమస్యలపై గళమెత్తిన ఉపాధ్యాయ సంఘాలు

**కర్నూలు స్పోర్ట్స్, మేజర్‌న్యూస్ :** ఉపాధ్యాయరంగ సమస్యల పరిష్కారం కోసం బుధవారం ఫ్యాప్టో ఆధ్వర్యంలో కర్నూలు కలెక్టరేట్ ఎదుట ఉపాధ్యాయులు గళమెత్తారు. మధ్యాహ్నం 3గంటల నుండి సాయంత్రం 5గంటల వరకు ప్లకార్డులు, మోకాళ్లపై నల్లరిబ్బన్లను ధరించి నిరసన చేశారు. ఈ కార్యక్రమానికి ఫ్యాప్టో జిల్లా చైర్మన్ సేవాలాల్ నాయక్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఫ్యాప్టో కోచైర్మన్, జిల్లా ఇంచార్జ్ కాకి ప్రకాష్‌రావు మాట్లాడుతూ కారుణ్య నియామకాలను వెంటనే చేపట్టాలని లేకపోతే చనిపోయిన ఉపాధ్యాయ, ఉద్యోగ కుటుంబాలు రోడ్డున పడే అవకాశం ఉందన్నారు. పిఆర్‌సి కమిటీని వేసి వెంటనే 30శాతం ఐఆర్‌ను ప్రకటించాలని డిమాండ్ చేశారు. అనంతరం జిల్లా చైర్మన్ సేవాలాల్ నాయక్, యూటిఎఫ్ రాష్ట్ర నాయకులు సురేష్ కుమార్‌లు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 10నెలలు కావస్తున్నా ఉపాధ్యాయులకు అందించాల్సిన బకాయిలను తీర్చడంలో పూర్తిగా విఫలమైందన్నారు. అధికారులు స్పందించి పరిష్కారానికి రోడ్డు మ్యాప్‌ను ప్రకటించాలని డిమాండ్ చేశారు. ఏపిటిఎఫ్ 257రాష్ట్ర నాయకులు రవికుమార్ మాట్లాడుతూ సిపిఎస్‌ను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఎస్‌టియు జిల్లా అధ్యక్షులు గోకారి మాట్లాడుతూ ఆంగ్లమాధ్యానికి సమాంతరంగా తెలుగు మీడియాన్ని కొనసాగించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అనంతరం బిఆర్‌ఓను కలిసి వినతిపత్రాన్ని అందచేశారు. ఈ కార్యక్రమంలో ఏపిటిఎఫ్ 1938జిల్లా నాయకులు ఇస్మాయిల్, బిటిఏ భాస్కర్, యుటిఎఫ్ నవీన్ పాటేల్, ఎల్లప్ప, జనార్ధన్, పీఈటిల సంఘం లక్ష్మయ్య, ఉపాధ్యాయ సంఘాల నాయకులు రవికుమార్, మరియానందం, జనార్ధన్, రంగన్న, నాగరాజు, మధుసూదన్‌రెడ్డి, కర్రి కృష్ణ, గులాబ్ బాషా తదితరులు పాల్గొన్నారు.

# ప్రపంచ అటీజం దినోత్సవం పై అవగాహన కార్యక్రమం

**సి.బెళగల్ మేజర్ న్యూస్ :** మండలంలోని భవిత కేంద్రంలో బుధవారం ప్రపంచ అటీజం దినోత్సవం పై అవగాహనా కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా కార్యక్రమంలో పాల్గొన ఉపాధ్యాయుడు కిషోర్ మాట్లాడుతూ ప్రస్తుత కాలంలో మానసిక లోపం కారణంగా చాలా మంది పిల్లలు వ్యాధుల బారిన పడుతున్నారు. అందులో అటీజం కూడా ఒక్కటన్నారు. వయసుకు తగ్గట్టు పిల్లలలో రావాల్సిన మానసిక పరమైన ఎదుగుదల లోపనే అటీజం అని తెలిపారు.ఈ సమస్య పిల్లలకు బాల్యంలోనే ప్రారంభమై జీవిత కాలం నాడీ సంబంధిత వ్యాధి అని చెప్పవచ్చని తెలిపారు. దీని మంద బుద్ధి అని కూడా అంటరన్నారు. దీని అందిమిచేందుకు స్త్రీ గర్భందారణ సమయం నుండే డాక్టర్ల పర్యవేక్షణ లో ఉండాలని, పోషకాహర, ఆరోగ్య కరమైన ఆహారం తీసుకోవాలని, శిశువు కదలికల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. తల్లి తండ్రులు పిల్లల ప్రవర్తనను నిరంతరం గమనిస్తుండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సమిళిత విద్యా ఊధ్యాయుడు శేఖరెడ్డి,మద్దిలేట్టి, ఊపాధ్యాయుడు కిషోర్, సిఆర్పి శోభారాణి పాల్గొన్నారు.



ప్రపంచ అటీజం దినోత్సవం పై అవగాహనా కల్పిస్తున్న ఉపాధ్యాయులు

# గతం ఘనం .. ప్రస్తుతం అధ్వాన్నం

(మొదటి పేజి తరువాయి)

మున్సిపాలిటి ఏడాదికేడాది దిగజారిపోతుంది. గడచిన ఐదేళ్ళతో పోలిస్తే ఈ ఏడాది ఇంటి పన్నుల వసూలులో రాష్ట్రంలోని 126 కార్పొరేషన్లు, మున్సిపాలిటిలు, నగర పంచాయితీలలో నంద్యాల మున్సిపాలిటి 98వ స్థానానికి పడిపోయింది. ప్రధానంగా మున్సిపాలిటిలోని రెవెన్యూ విభాగంలోని లోటు పాట్లు పన్నుల వసూలులో తీవ్ర ప్రభావాన్ని చూపిస్తున్నాయి. ప్రభుత్వ భవనాల బకాయిలు ఒకవైపు, కోర్టు కేసుల బకాయిలు మరో వైపుతోపాటు వెయ్యికి పైగా డబుల్ అసెస్‌మెంట్లు, అంతే స్థాయిలో గుర్తించని పన్నులతో కలిపి బకాయిలు ప్రతి ఏడాది అంతకంతకు పెరిగిపోతున్నాయి. దీనికి తోడు 2017వ సంవత్సరంలో చేపట్టిన నాగులకుంట రోడ్డు రోడ్డు విస్తరణలో భవనాలను కోల్పోయిన పన్నులు సుమారు ఐదు వందలకు పైగా కనిపిస్తున్నాయి. మున్సిపాలిటిలో అతి పెద్ద వార్డు అయిన వైఎస్సార్ నగర్‌లో పట్టాల సమస్య రెవెన్యూ విభాగానికి తలనొప్పిగా పరిగణించింది. నంద్యాల మున్సిపాలిటిలో అస్తవ్యస్తంగా మారిన రెవెన్యూ విభాగంపై మేజర్‌న్యూస్ అందిస్తున్న కథనం ఇది..

నంద్యాల మున్సిపాలిటి 42వ వార్డులుగా విస్తరించింది. మున్సిపాలిటిలో 49,047 గృహాలు ఉన్నాయి. ఈ ఏడాది మొండి బకాయిలు రూ.7.32 కోట్లు కాగా, ఇంటి పన్నులు రూ. 19.65 కోట్లతో కలిపి మొత్తం రూ.26.97 కోట్లు వసూలు కావాల్సింది. ప్రతి ఏడాది ఏప్రిల్ 1 నుంచి రానున్న ఏడాది మార్చి 31 వరకు ఇంటి పన్నుల వసూలును ఏడాదిగా పరిగణిస్తారు. నంద్యాల మున్సిపాలిటిలో 2009వ సంవత్సరం నుంచి ప్రస్తుత ఏడాది వరకు ఇంటి పన్నుల బకాయిలు కనిపిస్తున్నాయి. అందులో వందకు పైగా మొండి బకాయిల జాబితాను అధికారులు తయారు చేశారు. అందులో రూ. 43.70 లక్షలు బకాయిలు ఉన్నాయి. వీటికి అరియర్స్, అరియర్స్ పెనాల్టీ, ప్రస్తుత ఏడాది ఫెనాల్టీ మొత్తంగా రూ. 2.45 కోట్లు బకాయిలు ఉన్నాయి. 2021 - 2022వ సంవత్సరం అప్పటి ప్రభుత్వం మున్సిపాలిటిలు, కార్పొరేషన్లు, నగర పంచాయతీల్లో ఇంటి పన్నుల వసూలులో నంద్యాల మున్సిపాలిటి 40 శాతం వృద్ధి సాధించినట్లు గుర్తించి ఆ ఏడాది 5వ స్థానాన్ని దక్కించుకుంది. 2022-2023వ సంవత్సరంలో సుమారు 40వ స్థానానికి పడిపోయింది. గత ఏడాది మెరుగైన స్థానాన్ని దక్కించుకున్న నంద్యాల మున్సిపాలిటి ఈ ఏడాది ఏకంగా 98వ స్థానానికి పడిపోయింది. నంద్యాల మున్సిపాలిటిలోని ప్రభుత్వ బకాయిలు రూ. 4 కోట్లు ఉన్నాయి. కోర్టు కేసుల్లో రూ. 5 కోట్ల దాకా ఉన్నాయి. నంద్యాల మున్సిపల్ రెవెన్యూ విభాగంలో పన్నుల విధింపులో అస్తవ్యస్తంగా మారిపోయింది. వెయ్యికి పైగా ఒకే ఇంటికి రెండు అసెస్‌మెంట్లు ఉన్నాయి. గుర్తించని పన్నుల అసెస్‌మెంట్లు అంతే స్థాయిలో కనిపిస్తున్నాయి. నాగులకుంట్ల రోడ్డు విస్తరణలో భవనాలు కోల్పోయిన సుమారు 500 ఇళ్ళకు పన్నుల తొలగింపు చేయాల్సి ఉంది. మున్సిపాలిటిలో అతి పెద్ద వార్డు అయిన వైఎస్సార్ నగర్‌లో ఇంటి పట్టాల సమస్యతో పన్నుల వసూలుపై తీవ్ర ప్రభావాన్ని చూపిస్తున్నాయి. మొండి బకాయిల జాబితాలో ప్రముఖులు ఉన్నారు. ఇందులో కార్పొరేట్ పాఠశాలలకు ఇచ్చిన భవనాలతోపాటు పెట్రోల్ బంక్‌లు, ప్రముఖ హోటళ్ళు, వ్యాపార సంస్థలు, విద్యా సంస్థలతోపాటు సెమి ప్రభుత్వ శాఖలు ఉన్నాయి. మున్సిపల్ జాబ్ చార్ట్‌లో పన్నుల వసూలులో కమిషనర్ తోపాటు రెవెన్యూ అధికారి, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్లు, సచివాలయ అడ్మిన్లను బాధ్యులుగా ఉన్నారు. నంద్యాల మున్సిపాలిటిలో పన్నుల వసూలులో వెనుకబడటంతో మున్సిపల్ కార్యాలయంలో పని చేస్తున్న కొందరు సీనియర్ అసిస్టెంట్లు, శానిటరీ ఇన్‌స్పెక్టర్లు, అసిస్టెంట్ ఇంజనీర్లను, సిఎంఎం, జూనియర్ అకౌంటెంట్లు, రికార్డు అసిస్టెంట్లతోపాటు 42వ వార్డులకు నోడల్ ఆఫీసర్లుగా నియమించారు. మున్సిపల్ ఆర్‌డి తీసుకునే విసిలలో పన్నుల వసూలు బాధ్యులు కమిషనర్‌తోపాటు ఆర్‌ఓ, ఆర్‌ఐ, సచివాలయ అడ్మిన్లు బాధ్యులని స్పష్టం చేశారు. అయితే నంద్యాల మున్సిపాలిటిలో నోడల్ ఆఫీసర్లకు కమిషనర్ నిరంజన్‌రెడ్డి గత ఏడాది నవంబర్‌లో మొదటగా మెమోలను జారీ చేసి ఆ తర్వాత షోకాజ్ నోటిసులను జారీ చేయడం అప్పట్లో వివాదంగా మారింది. పన్నుల వసూలులో రెవెన్యూ విభాగంలోని ఆర్‌ఓ, ఆర్‌ఐలకు పర్యవేక్షకులుగా పని చేసేందుకు నియమించిన తమకు షోకాజ్ నోటిసులను ఎలా జారీ చేస్తారని నోటిసులు అందుకున్న ఉద్యోగులు మున్సిపల్ ఉన్నతాధికారులను ప్రశ్నించినట్లు విశ్వసనీయంగా తెలుస్తోంది. పన్నుల వసూలులో నంద్యాల మున్సిపాలిటి వెనుకబడిన ఆర్‌ఓ, ఆర్‌ఐలకు మెమోలు, షోకాజ్ నోటిసులు జారీ చేయకపోవడాన్ని నోడల్ ఆఫీసర్లు ప్రశ్నించినట్లు తెలుస్తోంది. మొత్తం మీద నంద్యాల మున్సిపాలిటి పన్నుల వసూలులో రాష్ట్రంలో క్రింది నుంచి 28వ స్థానానికి చేరుకోవడానికి కర్ణుడి చావుకు సవాలక్ష కారణాలు అన్న చందంగా కనిపిస్తుంది.

# రైతులు పండించిన పంటకు మద్దతు ధర కల్పించాలి

**కర్నూలు స్పోర్ట్స్, మేజర్‌న్యూస్ :** రైతులు పండించిన పంటకు మద్దతు ధర కల్పించాలని, ఉపాధి హామీ పథకంను వ్యవసాయంకు అనుసంధానం చేయాలని ఏపి రైతు సంఘం రాష్ట్ర గౌరవ అధ్యక్షులు పి రామచంద్రయ్య కోరారు. బుధవారం సిఆర్ భవన్‌లో సిపిఐ జిల్లా కార్యదర్శి గిడ్డయ్య, రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి జగన్నాథంతో కలిసి రామచంద్రయ్య పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 15,16,17వ తేదీల్లో తమిళనాడు రాష్ట్రం నాగపట్నంలో ఆల్ ఇండియా కిసాన్ సభ జాతీయ మహాసభలు జరుగుతాయన్నారు. ఈ నెల 4న కర్నూలులో రైతు సంఘం ఆధ్వర్యంలో జాతీయ సదస్సు కర్నూలు నగరంలోని లక్ష్మీ నరసింహ స్వామి కళ్యాణ మండపంలో జరుగుతుందని ఈ సదస్సులో రైతులు ఎదుర్కొంటున్న సమస్యలపై చర్చించి, జాతీయ మహాసభల్లో దీనిపై తీర్మాణం చేయనున్నట్లు తెలిపారు. ఈ సదస్సుకు కేరళ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి ప్రసాదు, తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, ఏపి నుండి రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి టీజీ భరత్, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ శాఖ మాజీ


మాట్లాడుతున్న ఏపి రైతు సంఘం రాష్ట్ర గౌరవ అధ్యక్షులు పి రామచంద్రయ్య

మంత్రి రఘువీరారెడ్డి, కిసాన్ సభ జాతీయ కార్యదర్శి రావుల వెంకయ్యలు హాజరవుతారన్నారు. కావున ఈ జాతీయ సదస్సుకు పార్టీలకు అతీతంగా రైతులు పెద్ద ఎత్తున తరలిరావాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో ఏపి రైతుసంఘం జిల్లా కార్యదర్శి పంపన్నగౌడ్, సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి మునెప్ప, నగర కార్యదర్శి రామకృష్ణారెడ్డి, సహాయ కార్యదర్శి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## నీటి తొట్టెలకు భూమి పూజ చేసిన వీరభద్ర గౌడ్



**హాలహర్వి, మేజర్ న్యూస్ :** మండల కేంద్రమైన హాలహర్వి లో వేసవి కాలం దృష్టిలో ఉంచుకొని పశువులకు నీటి తొట్టెలు ఏర్పాటు చేయడానికి టీడీపి ఇంచార్జ్ వీరభద్ర గౌడ్ హాలహర్వి సర్పంచ్ మల్లికార్జున ఆధ్వర్యంలో భూమి పూజ చేశారు. ఈ సంద ర్భంగా వారు మాట్లాడుతూ వేసవికాలంలో పశువులు నీళ్లు తాగడానికి ఎక్కడ పొలాల్లో నీళ్లు లేవని వాటిని సంరక్షించడానికి గ్రామ సనీపంలో పశువుల కోసం ప్రభుత్వం ప్రత్యేకంగా నీటి తొట్టెలను ఏర్పాటుకు శ్రీకారం చుట్టిందని అన్నారు. అందుకు గాను ప్రతి గ్రామంలో పంచాయతీ నిధులు లేక ఉపాధి నిధుల ద్వారా నీటి తొట్టెల ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. మండల కన్వీనర్ సుధాకర్, అశోక్,పాల్ రెడ్డి,నాగరాజు, కృష్ణమనాయుడు,ఉమాకాంత్‌స్వామి,నాగరాజు,అధికారులు పాల్గొన్నారు.

## తెలుగుదేశం పార్టీ గ్రీవెన్స్‌లో పలు విన్నపాలు


వీరభద్రగౌడ్‌కు వినతిపత్రం అందిస్తున్న దృశ్యం

**ఆలూరు, మేజర్ న్యూస్ :** రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు ప్రతి బుధవారం నిర్వహించే గ్రీవెన్స్ కార్యక్రమంలో భాగంగా పలు గ్రామాల టీడీపీ నాయకులు టీడీపి ఇంచార్జ్ వీరభద్ర గౌడ్ కు సమస్యలపై వినతిపత్రం అందించారు.మంచినీటి సమస్యపై,పట్టణంలో డ్రైనేజీ పై పలువురు కాలనీ వాసులు పిర్యాదు చేశారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ అశోక్ యాదవ్,నరసప్ప,తిమ్మయ్య,రాము యాదవ్,హనుమప్ప, కైరుప్పల రామకృష్ణ, అంజి,అంబన్న పాల్గొన్నారు.

## బిఎల్‌ఓలు నిబద్ధతతో పని చేయాలి

**కర్నూలు నగరం, మేజర్‌న్యూస్ :** ఎన్నికల విధులను నిబద్దతతో పనిచేయాలని కర్నూలు అసెంబ్లీ నియోజకవర్గ ఎన్నికల రిటర్నింగ్ అధికారి, నగరపాలక కమీషనర్ యస్ రవీంద్రబాబు బిఎల్‌ఓలకు సూచించారు. బుధవారం స్థానిక ఎస్‌బిఐ ఎంప్లాయిస్ కాలనీలో నగరపాలక సమావేశ భవనంలో బిఎల్‌ఓలకు వార్షిక అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్‌ఓ మాట్లాడుతూ ఫాం 6,7,8లను నింపటంపై పూర్తి అవగాహనతో ఉండాలని పోలింగ్ కేంద్రాల వద్ద సౌకర్యాలు అవసరమనుకుంటే తమ దృష్టికి తీసుకుని రావాలన్నారు. హ్యాండ్ బుక్‌ను చదివి ఎన్నికల విధులు, నిబంధనలు, చట్టాలపై అవగాహన పెంచుకోవాలని బిఎల్‌ఓలకు కమీషనర్ సూచించారు. ఈ కార్యక్రమంలో ఎన్నికల అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి, తహశీల్దార్ వెంకటలక్ష్మి, సూపరింటెండెంట్లు మంజూరు బాష, క్రిస్టోఫర్, డిప్యూటీ తహశీల్దార్ ధనుంజయ, ఆర్‌ఐలు బార్గవ్, రాజు తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న కమీషనర్ రవీంద్రబాబు

## ఎల్లార్తిలో వైభవంగా శ్రీశైల జగద్గురుల ఆడ్డ పల్లకోత్సవం

★ తులాభారం..ముగిసిన శరణమ్మ అవ్వ పురాణ ప్రవచనం
★ ముత్తైదు మహిళలకు వడిబియ్యం..
★ హజరైన అశేష భక్తజనం


జగద్గురుకు తులాభార దృశ్యం

**హొళగుంద,మేజర్‌న్యూస్:** హొళగుంద మండలం ఎల్లార్తి గ్రామంలో బుధవారం 1008 శ్రీశైల జగద్గురులకు నిర్వహించిన ఆడ పల్లకోత్సవం, తులాభార కార్యక్రమం వైభవంగా జరిగాయి. గ్రామానికి చెందిన దివంగత రుద్రముని స్వామి,దివంగత నీలకంఠయ్యశాస్త్రి స్మారకార్థకంగా 5వ వార్షికోత్సవ సంద ర్భంగా సజ్జల గుడ్డద శరణమ్మ అవ్వ పురణ ప్రవచన కార్యక్రమం చివరి రోజున బృహత్తర కార్యక్రమాన్ని గ్రామ పండితులు రుద్రముని స్వామి కుటుంబ సభ్యుల,సేవాకర్తలు,భక్తుల సహకారంతో ఆడ్డ పల్లకోత్సవం,తులాభారం,ముత్తైదుల మహిళలకు వడిబియ్యం నింపే కార్యక్రమాలు విశేషంగా జరిగాయి.జగద్గురులకు ఆడ్డపల్లకోత్సవాన్ని


ఎల్లార్తిలో అడ్డ పల్లకిని నిర్వహిస్తున్న భక్తులు

భక్తులు గ్రామ పురవీధుల గుండా ఘనంగా నిర్వహించారు. ఆనంతరం వేదికపై తులాభారం కార్యక్రమాన్ని నిర్వహించారు.ముత్తైదుల మహిళలకు శివచార్యులు వడిబియ్యం నింపే కార్యక్రమం చేపట్టారు.ఈ సందర్భంగా 1008 శ్రీశైల జగద్గురులు భక్తులనుద్దేం శి ప్రసంగించారు.ప్రతి ఒక్కరు భక్తిమార్గంలో నడవా లన్నారు.ఈ కార్యక్రమానికి భక్తులు మండలం నుండి కాకుండా చుట్టు పక్కన ప్రాంతాల నుండి కర్ణాటక ప్రాంతాల నుండి అధిక సంఖ్యలో భక్తులు హజరై య్యారు.గ్రామంలో పండగ వాతవరణం నెలకొంది. కార్యక్రమానికి వచ్చిన భక్తులకు నిర్వహకులు అన్నప్రసాదం ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమానికి జంగమర హొసల్లి, పాల్తూరు మఠం,రవడకుంది మంఠంకు చెందిన శివచార్యులు,భక్తులు, భక్తమహి ళలు హజరైయ్యారు.

## విద్యార్థులకు మజ్జిగ పంపిణీ చేసిన ఉపాధ్యాయుడు



**ప్యాపిలి, మేజర్‌న్యూస్:** మండల పరిధిలోని మెట్టుపల్లి గ్రామంలోని ప్రభుత్వ పాఠశాల నందు విద్యార్థులకు ఉపాధ్యాయుడు చిన్నపరెడ్డి మజ్జిగను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా హెచ్‌ఎం రమాదేవి మాట్లాడుతూ పెరుగుతున్న వేడి దృష్ట్యా బుధవారం తమ పాఠశాలలోని 115 మంది విద్యార్థుల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని ప్రతి సంవత్సరం క్రమం తప్పకుండా ఉపాధ్యాయుడు చిన్నపరెడ్డి తల్లి సుభాషిణి జ్ఞాపకార్థం విద్యార్థులకు మజ్జిగ పంపిణీ చేయడం పలువురికి ఆదర్శంగా నిలిచాడన్నారు. పాఠశాలలకు వేసవి సెలవులు ప్రకటించేంత వరకు విద్యార్థులకు మజ్జిగ పంపిణీ కొనసాగించడం సంతోషకరమన్నారు. ఇలాంటి ఉపాధ్యాయుడు మా గ్రామానికి వచ్చి, మా పిల్లల ఆరోగ్యంపై ప్రత్యేకంగా దృష్టి సారించడం ఎంతో ఆనందంగా ఉందని విద్యార్థుల తల్లిదండ్రులు ఉపాధ్యాయుడు చిన్నపరెడ్డిని అభినందించారు. ఉపాధ్యాయులు శివ, పాఠశాల విద్యార్థులు, గ్రామస్తులు రామాంజినమ్మ, లక్ష్మిదేవి, జగన్, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## అధికారుల ఒత్తిళ్ళతో అంగన్‌వాడీ వర్కర్లకు తీవ్ర ఇబ్బందులు

**ఏపి అంగన్‌వాడివర్కర్లు, హెల్పర్ల అసోసియేషన్ నాయకురాలు**



**వెల్దుర్తిరూరల్, మేజర్‌న్యూస్:** రాష్ట్ర వ్యాప్తంగా అంగన్‌వాడి కేంద్రాలకు సంబందించి బాల సంజీవని కొత్త వర్షన్ 2.0లో తక్షణమే సవరణలు చేసి, అంగన్‌వాడివర్కర్లపై అధికారుల ఒత్తిళ్ళను తగ్గించాలని ఏపి అంగన్‌వాడివర్కర్లు, హెల్పర్ల అసోసియేషన్ నాయకురాలు కోరారు. ఈ సందర్భంగా బుధవారం కమీషనర్‌కు, వెల్దుర్తి ప్రాజెక్ట్ సిడిపిఓలకు వినతిపత్రాలు అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా అంగన్‌వాడి కేంద్రాలకు సంబందించి కొత్త వర్షన్ బాల సంజీవనిలో 2.0 తెచ్చి, ప్రతిరోజు ఉదయం వర్కర్లు, హెల్పర్లు ఫోటోతో పాటు, ప్రీ స్కూల్ చిన్నారుల ఫోటోతో పాటు 15 మాడ్యూల్స్‌లో పనిచేసే విధానాన్ని తెచ్చారన్నారు. ఈ యాప్ ప్రభుత్వం ఇచ్చిన మొబైల్స్‌లలో పనిచేయడం సాధ్యంకాదని, కావున అధికారులు యాప్‌లను సవరించే పనిలో భాగంగా ఈ సమస్యలను దృష్టిలో ఉంచుకొని సవరించాలని కోరారు. కావున అంగన్‌వాడివర్కర్లపై పనిభారం తగ్గించి, వారి ఆరోగ్యాన్ని కాపాడాలని వారు కోరారు. అనంతరం కమీషనర్ స్పందిస్తూ సమస్యలన్నింటినీ ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్తామన్నారు. ఈ కార్యక్రమాలలో అసిస్టెంట్ డైరెక్టర్ ప్రవీణ, సిఐటియు నాయకురాలు సిహెచ్.సుప్రజ, రమాదేవి, ఏఐటియుసి నాయకురాలు జె.లలిత, కె.ప్రేమ, ఎం.శారమ్మ, ఐఎఫ్‌టియు నాయకురాలు జి.భారతి, అంగన్‌వాడి వర్కర్ల అసోసియేషన్ జిల్లా అధ్యక్షురాలు చాందినీ, ప్రాజెక్ట్ అధ్యక్ష, కార్యదర్శులు సుజాత, సంధ్యారాణి, సెక్టార్ లీడర్లు ఈదమ్మ, వరలక్ష్మి, శిరీషా, శామీనా, విజయకుమారి, రేణుక, హెప్సిబా, సరస్వతి, విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## ఈద్ ఏర్పాట్లపై ముస్లిం సంఘాల హర్షం

**నంద్యాల అర్బన్, మేజర్‌న్యూస్ :** నంద్యాల పట్టణంలో రంజాన్ పండుగ సందర్భంగా దర్గాలలో మున్సిపాలిటీ తరుపున ఏర్పాట్లు చాలా చక్కగా చేశారని ముస్లిం ఫెడరేషన్ యువజన విభాగం అధ్యక్షుడు సుహైన్ రాణా పేర్కొన్నారు. మైనార్టీ మంత్రి ఫరూక్, ఎమ్మెల్సీ ఇసాక్ బాష, మున్సిపల్ చైర్‌పర్సన్ మాబున్నీసాల సమన్వయంతో ఈద్గాలలో సరైన సదుపాయం ఏర్పాటు చేయడం హర్షనీయమని అన్నారు. ఈ సందర్భంగా శాంతి భద్రతల విషయంలో పోలీస్ శాఖకు కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు ఆయన అన్నారు. ముస్లిం నాయకులు పాల్గొన్నారు.

## నేడు క్రాంతినగర్‌లో విద్యుత్ అంతరాయం

**నంద్యాల అర్బన్, మేజర్‌న్యూస్ :** నంద్యాల పట్టణం క్రాంతినగర్‌లోని 220 కేవీ ట్రాన్స్‌ఫార్మర్ కొత్త బ్రేకర్ అమర్చుట వలన విద్యుత్ అంతరాయం ఏర్పడుతుందని, ప్రజలు సహకరించాలని ట్రాన్స్‌కో అధికారులు తెలిపారు. వ్యవసాయ విద్యుత్ సరఫరాను పగలు, రాత్రి రెండు దఫాలు

## మహిళ అదృశ్యం


అదృశ్యమైన మహిళ

**కర్నూలు క్రైం, మేజర్‌న్యూస్ :** నగరంలోని కృష్ణానగర్‌లో నివాసముంటున్న జి జోస్నా అనే 21ఏళ్ల మహిళ అదృశ్యమైనట్లు ఆమె తల్లి బ్రమరాంబ బుధవారం 4వ పట్టణ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. తన కూతురుకి 2023లో డోన్‌కు చెందిన శివకృష్ణకు వివాహం చేశామని అప్పటి నుంచి అతను తన కూతురుని వేధిస్తూనే ఉన్నాడని బ్రమరాంబ తెలిపారు. అందులో భాగంగా ఉగాది పండుగకు వచ్చిన తన కూతురు ఈ నెల 31న సాయంత్రం ఎవరికి చెప్పకుండ ఇంట్లో నుండి వెళ్లిపోయిందన్నారు. ఆమె వెళ్లేటప్పుడు గులాబీ కలర్ చీర ధరించి ఉందని ఆమెను వెతికి తమకు అప్పజెప్పాలని 4వ పట్టణ పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఆమె ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామని పోలీసులు తెలిపారు. గా మార్చడం జరుగుతుందని అన్నారు. ప్రజలు ఈ విషయాన్ని గమణించాలని వారు కోరారు.

సూర్య



# ప్రతి వార్డును సుందరంగా తీర్చిదిద్దుతాం

- 17వ వార్డులో పర్యటించి ప్రజా సమస్యలు తెలుసుకున్న ఎమ్మెల్యే బీవీ
- మే నెలలో తల్లికి వందనంకు శ్రీకారం



**ఎమ్మిగనూరు టౌన్, మేజర్ న్యూస్ :** పట్టణంలో ప్రతి వార్డును సుందరంగా తయారు చేయడమే తమ లక్ష్యం అని ఎమ్మెల్యే బీవీ జయనాగేశ్వర రెడ్డి అన్నారు. బుధవారం ఆయన స్థానిక 17వ వార్డు దోబీ ఘాట్ ప్రాంతంలో పర్యటించారు. వార్డులో పర్యటించి ప్రజలు నెలకొంటున్న తాగునీటి సమస్యను తెలుసుకున్నారు. వెంటనే తాగునీటి ట్యాంకర్లు, ఆ తర్వాత వాటర్ సిస్టమ్ ట్యాంక్ లను ఏర్పాటు చేయాలి మున్సిపల్ అధికారులకు ఆదేశించారు. అలాగే అదే వార్డులో ఉన్న ప్రభుత్వ పాఠశాను ఆకస్మికంగా తనిఖీ చేశారు. కాసేపు పాఠశాలో ఉన్న విద్యార్థులతో ముచ్చటించారు. సరైన సమయానికి భోజనం అందిస్తున్నారా.. లేదా అంటూ విద్యార్థులతో అడిగి తెలుసుకున్నారు. పాఠశాలకు మున్సిపల్ కొళాయి ఏర్పాటు చేయాలని అక్కడ ఉపాధ్యాయులు ఎమ్మెల్యేకు విన్నవించారు. వారం రోజుల్లో పాఠశాలకు తాగునీటి కొళాయిను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. అనంతరం కురువ ఫంక్షన్ వద్ద ఏర్పాటు చేసిన బ్రిడ్జి నిర్మాణాన్ని ఎమ్మెల్యే పరిశీలించారు. వెంటనే దీనికి రహదారి ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు. అనంతరం ఎమ్మెల్యే బీవీ మాట్లాడుతూ పట్టణానికి త్వరలో మూడు పూటల తాగునీటిని అందిస్తా మని తెలిపారు. గత వైసీపీ ప్ర భుత్వంలో వార్డుల్లో ఒక రోడ్డు వేసిన దాఖలాలు లేవని, కూట మి ప్రభుత్వం వచ్చాక ప్రతి వార్డును అభివృద్ధి పథంలో పరుగులు పెట్టిస్తున్నామని తెలిపారు. కూటమి ప్రభుత్వం అభివృద్ధి సంక్షేమమే ధ్యేయంగా పాలన కొనసాగిస్తున్నారని, ఒకపక్క సంక్షేమం మరోపక్క అభివృద్ధితో ముందుకు పోతున్నామని, మే నెలలో తల్లికి వందనం కార్యక్రమా న్ని శ్రీకారం చుడుతున్నామని తెలిపారు. అలాగే ఇప్పటికే ఉచితంగా మూడు గ్యాస్ సిలిండర్లు అందిస్తున్నామని తెలిపారు. వచ్చేనెల నుండి ఏటీఎం కార్డు సైజు మాదిరిగా రేషన్ కార్డును అందిస్తున్నామని తెలిపారు. అర్హులైన వారందరూ కూడా రేషన్ కార్డులు కొరకు దరఖాస్తు చేసుకోవాలి కోరారు. ఈ కార్యక్రమంలో టీడీపీ 17వ వార్డు ఇంచార్జి జయన్న,, 16వ వార్డు ఇంచార్జి దాదా సాహెబ్, నాయకులు కామార్తి మహేష్, జిలాని బాషా, కౌన్సిలర్ వహిద్, నాయకులు రంగస్వామి గౌడ్, అంజి, మున్సిపల్ కమిష నర్ గంగిరెడ్డి, డిఈ నీరజ, ఏఈ శరత్ చంద్ర, శానిటరీ ఇన్స్ పెక్టర్ శ్రీనివాసులు, సచివాలయ సిబ్బంది, టీడీపీ కార్యకర్తలు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యలను పరిష్కరించడమే ప్రభుత్వ ధ్యేయం


కొత్తపల్లిలో వినతులు స్వీకరిస్తున్న ఎమ్మెల్యే

**కొత్తపల్లి, మేజర్న్యూస్ :** గ్రామాలలో ఉన్న ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకొని పరిష్కరించడమే ప్రభుత్వ ధ్యేయమని ఎమ్మెల్యే గిత్త జయసూర్య తెలిపారు. బుధవారం స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో మేరీ అధ్యక్షతన ప్రజా ఫిర్యాదుల సేకరణ కార్యక్రమం నిర్వహించి నేరుగా ప్రజల నుంచి వినతులను స్వీకరించారు. ముందుగా వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో మార్క్‌ఫెడ్ ఆధ్వర్యంలో కందులు, మినుములు, శనగల కొనుగోలు కేంద్రంను ప్రారంభించారు. గ్రామ పంచాయతీకి మంజూరైన స్వచ్ఛభారత్ ట్రాక్టర్‌ను సందర్శించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గిత్త జయసూర్య మాట్లాడుతూ అధికారులు, ప్రజా ప్రతినిధులు సమిష్టి కృషితో గ్రామాల అభివృద్ధికి కృషి చేయాలని అన్నారు. అదే విధంగా పంట పొలాలకు ఎన్ఆర్ఈజీసీ పథకం ద్వారా రహదారులను ఏర్పాటు చేస్తామని అన్నారు. ఏ రైతు కూడా ఇబ్బంది పడకుండా రహదారులను అభివృద్ధి చేస్తామని అన్నారు. ఎన్ఆర్ఈజీసీ పథకంలో గతంలో అవినీతిని బయటకు తీసి అవినీతికి పాల్పడిన అధికారులపై చర్యలు తప్పవని అన్నారు. పనులు కల్పించకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న ఫీల్డ్ అసిస్టెంట్లను తొలగించి పనులు చేసే సీనియర్ మేటీలకు అవకాశం కల్పించాలని అధికారులకు సూచించారు. చెరువులు, పంట కాల్వలు పూడిక తీత పనులను చేపట్టాలని అన్నారు. శివపురం, సంగమేశ్వర ఎత్తిపోతల పథకాల ద్వారా మరింత నీరు పంట పొలాలకు పారే విధంగా చర్యలు తీసుకుంటామని అన్నారు. గ్రామాల్లో తాగునీటి సమస్య లేకుండా చర్యలు


కొనుగోలు కేంద్రంను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే

తీసుకోవాలని అన్నారు. ప్రభుత్వం రైతులకు అందించే సబ్సిడీ పథకాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. మండలాన్ని అన్ని విధాల అభివృద్ధి చేస్తామని అన్నారు. మద్దతు ధరతో ప్రభుత్వం కొనుగోలు చేస్తున్న కందులు, మినుములు, శనగలు వేసిన రైతులు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ ఉమారాణి, జడ్పీటీసీ సుధాకర్‌రెడ్డి, వైద్యులు మహమ్మద్ బేగ్, జుబేర్, మండల కన్వీనర్ నారపురెడ్డి, గ్రామ సర్పంచ్ లక్ష్మీదేవి, చంద్రశేఖర్ యాదవ్, వివిధ గ్రామాలకు చెందిన నాయకులు, పాల్గొన్నారు.

# యువకుడి మృతికి కారకులైన రెవెన్యూ అధికారులపై చర్యలు తీసుకోవాలి

**– వైసిపి రాష్ట్ర కార్యదర్శి తెర్నేకల్ సురేందర్‌రెడ్డి**



**కర్నూలు క్రైం, మేజర్‌న్యూస్ :** ఆలూరు నియోజకవర్గం దేవనకొండ మండలం తెర్నేకల్ గ్రామానికి ప్రతాప్ అనే యువకుడి మృతికి కారకులైన రెవెన్యూ అధికారులపై చర్యలు తీసుకోవాలని వైసిపి రాష్ట్ర కార్యదర్శి తెర్నేకల్ సురేందర్‌రెడ్డి డిమాండ్ చేశారు. బుధవారం పత్తికొండ ప్రభుత్వ ఆసుపత్రిలో ఉన్న ప్రతాప్ మృతదేహాన్ని తెర్నేకల్ సురేందర్‌రెడ్డి పరిశీలించి కుటుంబ సభ్యులను ఓదార్చారు. ఈ సందర్భంగాఆయన మాట్లాడుతూ మంగళవారం రెవెన్యూ అధికారులు గ్రామసభ పేరుతో ఏర్పాటు చేసిన టెంటు, షామియానాను తొలగించే క్రమంలో హైటెన్షన్ విద్యుత్ వైర్లు తగిలి ప్రతాప్ మృతిచెందడం చాలా బాధాకరమన్నారు. దీనికి బాధ్యులైన అధికారులపై చర్యలు తీసుకోవాలన్నారు. వీరి నిర్లక్ష్యం కారణంగా మృతిచెందిన యువకుడి కుటుంబానికి నష్టపరిహారం ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ అరుణ్ కుమార్, నారాయణరెడ్డి, రామాంజనేయులు, నరేష్, బాధిత కుటుంబం, ప్రజలు పాల్గొన్నారు.

# రైతు సంబరాలను ప్రారంభించిన బి.సి రామనాథ్ రెడ్డి

**బనగానపల్లెరూరల్,న్యూస్:** బనగానపల్లె మండల పరిధిలోని టంగుటూరు పెద్దమ్మతల్లి 16వరోజు పండగ సందర్భంగా పెద్దమ్మ కమిటి మరియు గ్రామ రైతుల ఆహ్వానం మేరకు రైతు సంబరాల కార్యక్రమానికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రోడ్లు మరియు భవనాల శాఖా మంత్రి బి.సి జనార్ధన్ రెడ్డి సోదరుడు పారిశ్రామికవేత్త బి.సి రామనాథ్ రెడ్డి టంగుటూరు పెద్దమ్మ తల్లికి ప్రత్యేక పూజలు చేసి అఖిల భారత ఒంగోలు జాతి వృషభరాజముల పోటీలను ప్రారంభించడం జరిగింది. ఈ టంగుటూరు గ్రామ పెద్దలు, నాయకులు పాల్గొన్నారు.


పోటీలను ప్రారంభిస్తున్న దృశ్యం

# నారాయణలో ఘనంగా గ్రాడ్యుయేషన్ డే



**కర్నూలు స్పోర్ట్స్, మేజర్‌న్యూస్ :** పాత నగరంలోని నారాయణ పాఠశాల నందు బుధవారం గ్రాడ్యుయేషన్ డే వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో భాగంగా యుకేజీ నుండి 1వ తరగతికి వెళ్లే విద్యార్థులకు సర్టిఫికేట్లను ప్రధానం చేసి వారిని ముందు తరగతులకు ఘనంగా ఆహ్వానం పలికారు. అలాగే విద్యార్థులచే ప్రదర్శించబడినటువంటి చిరు నాటికలు, గీతాలు, నృత్య ప్రదర్శనలు ప్రేక్షకులకు కన్నుల విందును కలుగజేసాయనడంలో అతిశయోక్తి లేదు. ఈ సందర్భంగా విద్యాసంస్థల ఏజీఎం రామాంజనేయులు, కోఆర్డినేటర్ అరుణలు మాట్లాడుతూ విద్యార్థులకు చదువుల పట్ల ఆసక్తి కలిగించే విధంగా రూపకల్పనలు చేయుటలో తమ పాఠశాలలు ఎల్లప్పుడు ముందుంటాయన్నారు. అందుకు నిదర్శనం ఈ గ్రాడ్యుయేషన్ డే అన్నారు. ప్రీప్రైమరీ విద్యార్థులను ప్రైమరీకి ప్రమోట్ చేసే ఈ కార్యక్రమం ఎంతో వినూత్నమైనదన్నారు. ఇందువల్ల మానసికోల్లాసంతో పాటు పై తరగతులకు వెళుతున్నామనే భావాన్ని వాళ్లలో నింపుతూ చక్కగా చదువుకోవాలనే ఆలోచనలను రేకెత్తిస్తూ తమ తల్లిదండ్రుల చేతనే సర్టిఫికేట్స్ అందుకోవడం వాళ్లకు ఓ మధురానుభూతిని కలిగిస్తుందన్నారు. ఈ సందర్భంగా పాల్గొన్న విద్యార్థులందరిని ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ అబ్దుల్ అజీజ్, విద్యార్థులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కార్యకర్తల, అభిమానుల మధ్య ఆళ్లగడ్డ ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ జన్మదిన వేడుకలు


కార్యకర్తలు, అభిమానుల మధ్య కేక్ కట్ చేస్తున్న దృశ్యం

**మేజర్ న్యూస్ :** ఆళ్లగడ్డ ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ జన్మదిన వేడుకలు బుధవారం భర్త భార్గవ రామ్, సోదరుడు జగత్ విఖ్యాత రెడ్డి, తెలుగు దేశం నాయకులు, కార్యకర్తల, అభిమానుల మధ్య వైభవంగా జరిగాయి . ఈ సందర్భంగా ఆళ్లగడ్డ నియోజకవర్గ లోని ఆరు మండలాల తెలుగు దేశం నాయకులు, కార్యకర్తల ,అభిమానులు భూమా ఇంటి వద్దకు పెద్ద ఎత్తున తరలివచ్చారు . ఈ సందర్భంగా తన కార్యాలయంలో భారీ కేక్ ను కట్ చేసి నాయకులు, కార్యకర్తల , అభిమానులకు తినిపించారు. అనంతరం నాయకులు, కార్యకర్తల , అభిమానులు బొకేలు అందజేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సిరివెళ్ల మండల టిడిపి కన్వీనర్ కాటంరెడ్డి శ్రీకాంత్ రెడ్డి , దొర్నిపాడు సిద్ది సత్యం , చింతకుంట రామ శేఖర్ రెడ్డి, కౌన్సిలర్ ఊసేన్ బాష , అనంత రామ సుబ్బారెడ్డి, కోట కందుకూరు నాగ శ్రీని వాసులు , నాగఆంజనేయులు , ఇన్నర్ వీల్ క్లబ్ అధ్యక్షురాలు ఉషారాణి , సుజాత తదితరులు పాల్గొన్నారు.

# యాగంటి క్షేత్రాన్ని మౌళిక వసతులతో తీర్చిదిద్దుతాం – మంత్రి బి.సి


స్వామి వారిని దర్శించుకుంటున్న మంత్రి బి.సి

**బనగానపల్లెమేజర్,న్యూస్:** యాగంటి శ్రీ ఉమామహేశ్వర స్వామి దేవస్థానాన్ని అన్ని మౌళిక వసతులతో తీర్చిదిద్దుతామని రాష్ట్ర రోడ్లు మరియు భవనాల శాఖా మంత్రి బి.సి జనార్ధన్ రెడ్డి తెలిపారు. బుధవారంనాడు యా గంటి ఆలయానికి చేరుకోగానే ఆల య ఈ.ఒ చంద్రుడు ఆధ్వర్యంలో ఆలయ అర్చకులు వారికి పూర్ణకుం భంతో స్వాగతం పలికారు. వారు యాగంటి శ్రీ ఉమా మహేశ్వరులను దర్శించుకున్న అనం తరం మాట్లాడుతూ ఆలయ గర్భాలయంలో మంత్రి ఆధ్వర్యంలో సొంత నిధులతో రూ.4 లక్షలతో రెండు ఏసీలు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. మరో 11లక్షలు సొంత నిధులతో ఆల యానికి మరమ్మత్తు పనులను చేపడుతున్నట్లు తెలిపారు. మొత్తం 15లక్షలతోత ఆలయంలో రెండు ఏసీలు మరమ్మత్తు పనులకు ప్రణాళికలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. ఆలయానికి వచ్చే భక్తుల సౌకర్యార్థం వాహనాల పార్కింగ్ కావలసిన స్థలాన్ని పరిశీలించాలని అధికారులకు సూచించారు. లడ్డూ తయారీ భవనానికి ప్రణాళికలు రూపొందించాలని తెలిపారు. ఆలయ పరిసరాలు మొత్తం పరిశీలించడం జరిగింది.

# 'వర్క్ ఫ్రం హోం' సర్వేకు ప్రజలు సహకరించాలి

**:– నగరపాలక అదనపు కమీషనర్ ఆర్‌జివి కృష్ణ**

**కర్నూలు నగరం, మేజర్‌న్యూస్ :**

రాష్ట్ర ప్రభుత్వం పౌరులకు మెరుగైన ఉపాధి అవకాశాలు కల్పిం చేందుకు చేపట్టిన వర్క్ ఫ్రం హోం సర్వే నగరంలో జరుగుతుందని నగరపాలక అదనపు కమీషనర్ ఆర్‌జీవి కృష్ణ వెల్లడించారు. బుధవారం ఆయన మాట్లాడుతూ నగరంలో 18నుండి 50ఏళ్లలోపు 2.73లక్షల మంది పౌరులను సర్వే చేయాలని రాష్ట్ర ప్రభుత్వం ఆదేశించిందని ఇప్పటికే 1.73 లక్షల మందికి సర్వే పూర్తి కాగా మిగిలిన 1లక్ష మందికి సర్వే చేపట్టడం జరుగుతుందని పేర్కొన్నారు. ఉద్యోగులు వర్క్ ఫ్రం హోం చేస్తున్న వారి వివరాలతో పాటు వారి అభిప్రాయాలను సైతం సచివాలయ సిబ్బంది సేకరించడం జరుగుతుందని, అందుకనుగుణంగా మౌలిక సదుపాయాల కల్పనకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని చెప్పారు. నగర ప్రజలు సర్వేకు సహకరించాలని అదనపు కమీషనర్ కోరారు.

సూర్య



# సీఎం పర్యటనపై కౌన్సిల్ బేఖాతర్

- సీఎం పర్యటనకు నిధుల కుదింపుపై టీడీపీ కౌన్సిలర్ల ఆగ్రహం
- వైసీపీ వ్యంగ్యాస్త్రాలతో కౌన్సిల్ గరంగరం
- కౌన్సిల్‌లో వైసీపీ కౌన్సిలర్లదే పైచేయి
- టీడీపీ కౌన్సిలర్ల వాకౌట్




నింపాదిగా కూర్చున్న వైసీపీ కౌన్సిలర్లు




కౌన్సిల్ సమావేశంలో మాట్లాడుతున్న చైర్‌పర్సన్ మాబున్నీసా



సీఎం పర్యటనలో భాగంగా నిధుల ఖర్చుపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్న టీడీపీ కౌన్సిలర్లు శ్యాంసుందర్‌లాల్, నాగార్జున, మాబువలీలు

**నంద్యాల కల్చరల్, మేజర్‌న్యూస్** :వైసీపీ ప్రభుత్వం పోయి కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టినా ఇంకా కౌన్సిల్‌లో వైసీపీ కౌన్సిలర్లదే హవా కొనసాగుతున్నది పట్టణంలో చర్చనీయాంశంగా మారింది. తెలుగుదేశం ప్రభుత్వ హయాంలోనే వైసీపీ నేతలు పనులు చక్కపెట్టుకుంటున్నారనే విమర్శలు వ్యక్తమవుతున్నాయి. టీడీపీకి చెందిన నాయకులు, కార్యకర్తలకు మాత్రం ఎలాంటి పనులు జరగడం లేదని వైసీపీ వారికే పనులు చేస్తున్నారని బాహాటంగా చెప్పుకోవడం కూటమి ప్రభుత్వానికి సిగ్గుచేటని చెప్పుకుంటున్నా నేతల్లో మాత్రం చలనం లేకపోవడం విడ్డూరంగా ఉందని ప్రజలు, కార్యకర్తలు పేర్కొంటున్నారు. ఎంతో చరిత్ర ఉన్న నంద్యాల మున్సిపాలిటీలో వైసీపీ కౌన్సిలర్లకే పనులు, టెండర్లు దక్కుతుండడం చూస్తుంటే టీడీపీ పట్టుబిగించకపోవడం చూస్తుంటే టీడీపీ కౌన్సిలర్లు తలలు బాదుకుంటున్నారు. బుధవారం మున్సిపల్ కౌన్సిల్ అత్యవసర సమావేశాన్ని చైర్‌పర్సన్ మాబున్నీసా అధ్యక్షతన జరిగింది. వివరాల్లోకి వెళితే ఈనెల 19వ తేదీ సీఎం చంద్రబాబు నాయుడు నంద్యాల పర్యటన ఉండడంతో మున్సిపల్ సమావేశాన్ని అత్యవసరంగా ఏర్పాటు చే శారు. గతనెల 25వ తేదిన జరిగిన మున్సిపల్ సమావేశంలో సీఎం పర్యటనకు రూ.2.50కోట్లు మున్సిపల్ సాధారణ నిధుల నుంచి వాడాలని మున్సిపల్ అధికారుల నుంచి ప్రతిపాదనలు రావడంతో ఆ కౌన్సిల్ సమావేశంలో ఆమోదానికి నోచుకోలేదు. అప్పుడే ఈ తీర్మానం వీడిపోయింది. ఒకవేళ సీఎం నంద్యాలకు మూడో శనివారం స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్రలో భాగంగా కంపోస్ట్ యార్డుకు వస్తే పర్యటన నిర్వహణ ఏర్పాట్లకు మున్సిపల్ సాధారణ నిధుల నుంచి పట్టణంలోని ప్రధాన సెంటర్లలోని మీడియన్‌లపై రంగులు రుద్దడం కోసం, బొమ్మలు వేయడం కోసం ఇతర ఖర్చుల కోసం రూ.1.42కోట్లకు ప్రతిపాదనలు చేస్తూ అత్యవసరంగా సమావేశాన్ని ఏర్పాటు చేశారు. అజెండాలోని 9అంశాలలో 2 అంశాలు మినహా మిగిలినవి ఆమోదం పొందాయి. ఆర్టీసీ బస్టాండ్ నుంచి బొమ్మలసత్రం, సంజీవనగర్ గేట్ నుంచి ఎన్టీఆర్ షాదిఖానా, నూనెపల్లె ఫ్లై ఓవర్ బ్రిడ్జి నుంచి ఆర్‌ఎఫ్ రోడ్డుతో పాటు మున్సిపల్ ఆఫీస్ నుంచి పద్మావతి నగర్ ఆర్చివరకు, తదితర ప్రాంతాల్లో మొక్కలు నాటడానికి రూ.55లక్షల కేటాయింపులు చేయడానికి సభ ముందు ఉంచిన ఈ అంశాన్ని వైసీపీ సభ్యులు తీవ్ర అభ్యంతరం తెలిపారు. 6నెలల కిందటనే కొన్ని ప్రాంతాల్లో కలర్స్ కొట్టడం, మొక్కలు పెట్టడం, సుందరీకరణ చేయడం జరిగిందన్నారు. రూ.55లక్షలు ఖర్చు చేయడం సరికాదని ప్రజాధనం వృధా చేయడమేనని ప్రజలపైన భారం వేయడమేనని సీఎం చంద్ర బాబు మెప్పు కోసమేనన్నారు. నిధులను తగ్గించాలని మెజారిటీ సభ్యులైన వైసీపీ కౌన్సిలర్లు పట్టుబట్టారు. దీంతో రూ.90లక్షలు సీఎం పర్యటన సందర్భంగా నిర్వహణ ఏర్పాట్లకు సాధరణ నిధులు వెచ్చించాలని కౌన్సిల్ సమావేశం ఆమోదం తెలిపింది. సీఎం చంద్రబాబు పర్యటనను ఫెయిల్యూర్ చేయడం కోసం వైసీపీ కౌన్సిల్ సభ్యులు, చైర్మన్ నిధులు తగ్గిస్తున్నారని టీడీపీ సభ్యులు ఆరోపించారు. సుందరీకరణకు రూ.55లక్షలు ఖర్చుపెట్టడం ద్వారా సీఎం ద్వారా కోట్ల రూపాయలు నిధులు నంద్యాలకు తెచ్చుకోవచ్చని టీడీపీ కౌన్సిలర్లు తెలుపగా సుందరీకరణ చేస్తే సీఎం నిధులు ఇస్తారా అంటూ వైసీపీ కౌన్సిల్ సభ్యులు వ్యంగస్త్రాలు సంధించారు. ఈ అంశాన్ని పాస్ ఎలా చేస్తారు అంటూ టీడీపీ ఫ్లోర్ లీడర్ మాబువలి, కౌన్సిలర్లు శ్యాంసుందర్‌లాల్, నాగార్జున, జైనాబీ, చెరుకు శ్రీదేవిలు ప్రశ్నించారు. దీంతో టీడీపీ సభ్యులు కౌన్సిల్ సమావేశం నుంచి వాకౌట్ చేశారు. కోటి 42లక్షల నుంచి రూ.90లక్షలు కుదించడాన్ని నిరసిస్తూ కౌన్సిల్ సమావేశం నుంచి మధ్యలో వెళ్లిపోయారు.

## తప్పిపోయిన పిల్లలను తల్లిదండ్రులకు అప్పగించిన టూటౌన్ పోలీసులు

**కర్నూలు క్రైం, మేజర్‌న్యూస్ ః**తప్పిపోయిన పిల్లలను తల్లిదండ్రులకు అప్పగించినట్లు టుటౌన్ సిఐ నాగరాజు రావు, తెలిపారు. బుధవారం ఆయన మాట్లాడుతూ కర్నూలు వీనస్ కాలనీకి చెందిన బాలాజీ నివాస్ అపార్ట్‌మెంట్‌లో ఆరేళ్ల నుండి పి ప్రభుదాస్ వాచ్‌మెన్‌గా పనిచేస్తున్నాడని అతని సొంత గ్రామం లొద్దిపల్లె ఓర్వకల్లు మండలమని అతని భార్య మాదవి అక్కడే పని చేస్తూ జీవనం సాగిస్తున్నారన్నారు. వారికి ప్రశాంతి, ప్రదీప్ అనే ఇద్దరు పిల్లలు ఉన్నారని పిల్లలు పొల్యూషన్ బోర్డు దగ్గర ప్రభుత్వ హైస్కూల్‌లో చదువుతున్నారన్నారు. రాత్రి అన్నం తినిపించిన తర్వాత పిల్లలు ఆడుకుంటూ బయటకు వెళ్లి తప్పిపోయారని అక్కడ రాత్రి చీకటిగా ఉండడంతో పక్కనే తెలిసిన బంధువులు ఉన్న సాయిసదన్ అపార్ట్‌మెంట్ థర్డ్ ఫ్లోర్‌కి వెళ్లారని బంధువులు లేకపోయే సరికి చీకటి పడడంతో అపార్ట్‌మెంట్ నుండి కిందికి రాక అక్కడే ఉండిపోయారని దీంతో తల్లిదండ్రులు టుటౌన్ పోలీసులకు సమాచారం అందించారన్నారు. కర్నూలు వెంకటరమణ కాలనీలో విజిబుల్ పోలీసింగ్ నిర్వహిస్తున్న తనకు ఈవిషయం తెలియజేశారని చిన్నారులు సరదాగా ఆడుకుంటూ వెళ్లి ఇంటికి తిరిగి రాలేని స్థితిలో తప్పిపోయినట్లు పోలీసులు తెలుసుకుని ఆ చిన్నారులను వెతికి ఆ తల్లిదండ్రులకు అప్పగించినట్లు తెలిపారు. చిన్నారులను అప్పగించడంతో తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేసి కృతజ్ఞతలు తెలిపారు. పిల్లలను తల్లిదండ్రులకు అప్పగించడంలో చొరవ చూపిన టుటౌన్ సిఐ నాగరాజారావును, పోలీస్ సిబ్బందిని జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ప్రత్యేకంగా అభినందించారు.




## ప్రజా సమస్యల పరిష్కారానికే ప్రాధాన్యం – మంత్రి బి.సి

**బనగానపల్లెమేజర్,న్యూస్ః** ప్రజా సమస్యల పరిష్కారానికే మొదటి ప్రాధాన్యం ఇస్తామని రాష్ట్ర రోడ్లు భవనాల శాఖా మంత్రి బి.సి జనార్ధన్ రెడ్డి అన్నారు. బుధవారంనాడు బనగానపల్లె క్యాంపు కార్యాలయంలో వారు ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు. ఒక్క బనగానపల్లె నియోజకవర్గం నుండే కాక నంద్యాల జిల్లా వ్యాప్తంగా ఉన్న ప్రజలు వారి సమస్యల పరిష్కారం కోసం మంత్రి బి.సికి వినతీపత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ప్రజా సమస్యల పరిష్కారానికే మొదటి ప్రాధాన్యాన్ని ఇస్తున్నామని అన్నారు. వచ్చిన అర్జీలలో కొన్నింటికి వెంటనే స్పందించి సంబంధిత అధికారులకు ఫోన్ ద్వార ఆదేశాలు జారీ చేశారు. అర్జీలన్నింటిని ఆయా శాఖల అధికారులకు పంపించి వారి సమస్యలను పరిష్కరిస్తామని మంత్రి బి.సి తెలిపారు.



## కొత్తూరు సుబ్రరాయుడి సన్నిధిలో డిప్యూటీ కమీషనర్ పూజలు



**నంద్యాల అర్బన్, మేజర్‌న్యూస్ :** నంద్యాల జిల్లా పాణ్యం మండల ఎస్ కొత్తూరు గ్రామంలో వెలసిన ప్రముఖ శైవ క్షేత్రం శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి సన్నిధిలో దేవాదాయ శాఖ జోనల్ అధికారి (ఉప కమీషనర్) పత్తెం గురు ప్రసాద్ కుటుంబ సమేతంగా స్వామివార్లను దర్శించుకున్నారు. బుధవారం ఆలయానికి చేరుకొన్న డీసీకి ఆలయ అధికారి ఎం రామకృష్ణ, ప్రధాన అర్చకులు సురేష్‌శర్మ, అర్చకులు కృష్ణ య్యలు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా సుబ్రహ్మణ్యేశ్వర స్వామి, నాగలింగేశ్వర స్వామివార్లకు అభిషేకం, అర్చనలు డీసీ నిర్వహించారు. అనంతరం ఆశీర్వాద మండపం నందు స్వామివారి శేష వస్త్రాలు, శాలువ, పూలమా లలతో డీసీ దంపతులను ఘనంగా సత్కరించి లడ్డూ ప్రసాదాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ సిబ్బంది సుబ్బారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయ వృత్తి ఎంతో పవిత్రమైనది.. ఎమ్మెల్యే గిత్త

సలీం బాషా దంపతులకు సన్మానం చేసిన ఎమ్మెల్యే



**నందికొట్కూరు రూరల్ మేజర్ న్యూస్ :** సమాజంలో ఉపాధ్యాయ వృత్తి ఎంతో పవిత్రమైనదని నందికొట్కూరు ఎమ్మెల్యే గిత్త జయసూర్య అన్నారు. బుధవారం పట్టణంలోని అల్లూరు రోడ్డులో ఉన్న బాలుర కోట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడు ఎస్. సలీం భాష పదవీ విరమణ సన్మాన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే గిత్త జయసూర్య హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత 42 సంవత్సరాలుగా విద్యా రంగానికి విశిష్ట సేవలు అందించి ఎంతో మంది విద్యార్థులకు విద్యాబుద్ధులు నేర్పి ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్ది అందరి చేత ప్రశంసలు అందుకున్న మృదుసభావికి ఎమ్మెల్యే ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు .సలీం భాష ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయునిగా పనిచేస్తూ ఎంతోమంది విద్యార్థిని ,విద్యార్థులకు చదువుతోపాటు క్రమశిక్షణ నేర్పి వారిని ఉన్నత శిఖరాలకు చేర్చిన ఘనత ఉపాధ్యాయునికే దక్కిందన్నారు. అలాంటి ఉపాధ్యాయుని సేవలు మరువరానివని కొనియాడారు. సభా అధ్యక్షుడు నందికొట్కూరు మండల విద్యాశాఖ అధికారి సుభాన్ మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగికి పదవీ విరమణ అన్నది సహజమని తెలిపారు. విద్యార్థులు ఏ స్థాయికి ఎదిగిన గురువును మరవరాదన్నారు. సలీం భాష క్రమశిక్షణకు మారుపేరుగా నిలిచారన్నారు. అనంతరం సలీం భాష సతీమణి హలిమాబీ దంపతులకు ఎమ్మెల్యే, పాఠశాల ఉపాధ్యాయ బృందం చేత జ్ఞాపికతో పాటు దుశ్యాలువ పూలమాలవేసి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ గుంజుపల్లె భాస్కర్ రెడ్డి, బైరెడ్డి నగర్ టిడిపి ఇన్చార్జ్ బ్రహ్మయ్య ఆచారి ,పాఠశాల ఇంచార్జి ప్రధానోపాధ్యాయురాలు సాలమ్మ, పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ శ్రీనాథ్ పెరుమాళ్ళ , ఉపాధ్యాయురాలు లు అరుణ విజయ, భారతి ,సరోజినీ దేవి ,లలితమ్మ, శంషాద్ బేగం, రూపా రాణి ,ఉషారాణి , శారదమ్మ ఉపాధ్యాయులు వెంకటేశ్వర్లు ,వెంకటరమణ, మల్లికార్జున రెడ్డి ,నాగశేషులు, రామిరెడ్డి, మురళీకృష్ణ ,పాములేటమ్మ, రత్నమ్మ తదితరులు పాల్గొన్నారు.

సూర్య

గురువారం | 03 ఏప్రిల్ 2025

## అహోబిలేసుని దర్శించుకున్న ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ దంపతులు



స్వామి దర్శించుకునేందుకు వెళుతున్న దృశ్యం

**ఆళ్లగడ్డ, మేజర్ న్యూస్ :** ప్రముఖ వైష్ణవ క్షేత్రమైన అహోబిలం శ్రీ లక్ష్మీ నరసింహ స్వామిని ఆళ్లగడ్డ ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ దంపతులు బుధవారం దర్శించుకుని పూజలు చేశారు. ఆలయానికి ఆమె చేరుకోగానే అర్చక బృందం ఆలయం మర్యాదలతో స్వాగతం పలికారు. అనంతరం స్వయంభు నరసింహ స్వామి చెంచు లక్ష్మి అమ్మవార్లను దర్శించుకున్నారు. అనంతరం అహోబిలంలోని వెలసిన మల్యాలమ్మను దర్శించుకుని పూజలు చేశారు. చెంచు కాలనీలో భూమా అఖిలప్రియ కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలు జరుపుకున్నారు. అనంతరం చెంచు మహిళలకు చీరలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గూడూరు సంజీవ రాయుడు, రమణ, అహోబిల గ్రామ నాయకులు పాల్గొన్నారు.

## పన్నుల వసూళ్లలో ఉమ్మడి జిల్లాలో ఎమ్మిగనూరు టాప్

**-రాష్ట్రంలో 30వ స్థానంలో నిలిచింది**

**-రూ. 8 కోట్ల 55 లక్షలు పన్నులు వసూలు -మున్సిపల్ కమిషనర్ గంగిరెడ్డి**



మున్సిపల్ కమిషనర్ గంగిరెడ్డి

**ఎమ్మిగనూరు టౌన్, మేజర్ న్యూస్ :** ఎమ్మిగనూరు పురపాలక సంఘం ఆస్తి, నీటి పన్నులు రూ. 8 కోట్ల 55 లక్షలు వసూలు చేసి ఈ ఏడాది రాష్ట్రంలో 30వ స్థానం, ఉమ్మడి కర్నూలు జిల్లాలో మొదటి స్థానంలో నిలిచింది. ఈ ఏడాది మార్చి ఆఖరి వరకు ఎమ్మిగనూరు మున్సిపల్ కమిషనర్ గంగిరెడ్డి ఆధ్వర్యంలో ఆస్తి పన్ను రూ.6 కోట్ల 5 లక్షలు, నీటి కొళాయి పన్నులు రూ. 2కోట్ల 50 లక్షలు వసూలు చేయడం జరిగిందని ఆర్వో అస్లాం బాషా తెలిపారు. ఈ ఏడాది మార్చి 25వ తేదీన 50 శాతం వడ్డీని మాఫీ ప్రకటించడంతో దాదాపు 90 లక్షల మేరవసూలు కావడం జరిగిందన్నారు. పన్నులవసుళ్లలో మెరుగైన ఫలితాలు సాధించడం వెనుక రెవెన్యూ సిబ్బంది, సచివాలయ సిబ్బంది కృషి ఎంతో ఉందన్నారు. పురపాలక సంఘానికి పన్నులు చెల్లించి సహకరించిన ప్రజలు, ప్రజా ప్రతినిధులు, కౌన్సిల్ సభ్యులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ పన్నులు వసూలు ద్వారా పడమ అభివృద్ధికి ఎంతో ఉపయోగ పడుతుందన్నారు.

## అభివృద్ధి పనులు ప్రారంభం



పనులను ప్రారంభిస్తున్న దృశ్యం

**చాగలమర్రి ,మేజర్ న్యూస్ :** చాగలమరి పట్టణం లోని ఎస్టీకాలనీలోరోడ్డు,మురికి కాలువ నిర్మాణానికి సర్పంచ్ తులసమ్మ, ఉప సర్పంచ్ సోహెల్‌లు భూమి పూజ చేసి బుధవారం ప్రారంభించారు.ఈసందర్బంగా ఈఓపిఆర్‌డి, ఇన్‌చార్జ్ ఈఓ తాహిర్ హుస్సేన్ మాట్లాడుతూ గ్రామ పంచాయతీ సంబంధించిన 15వ ఆర్థికసంఘం నిధులు రూ 15లక్షలతో రోడ్డు, మురికి కాలువల నిర్మాణం చేపట్టామన్నారు. కార్యక్రమంలోఎంపిటిసిఅనూష,వార్డు సభ్యురాలు ఇండ్లసుశీల, వైసీపీ నాయకులు మాబు సున్న, షబ్బీర్,బబ్లు,టిడ టిడిపి నాయకులు వెంకటయ్య(గాంధీ) తదితరులు పాల్గొన్నారు.

## నదీతీర గ్రామాల నీటి ఏద్దడికి చర్యలు

**సి.బెళగల్ మేజర్ న్యూస్ :** సి.బెళగల్ మండలంలోని నదీతీరా గ్రామాలకు నీటి ఏద్దడి తలేత్తకుండా చర్యలు తీసుకుంటా మని ఆర్డబ్లీవ్ఎస్ ఏఇ. గోనెనాయక్ తెలిపారు. బుధవారం నదీతీరా గ్రామాలలో పర్యటించిన అయన గ్రామాలలో వేసవిలో వచ్చే ఊరుసు, గ్రామదేవరలతో పాటు ప్రజలకు అవసరాలకు త్రాగునీరు అందిం చేందుకు చర్యలు చేపట్టారు. చర్యలలో భాగంగా గుండ్రేవుల దగ్గర తుంగభద్ర నదిలో నీటి స్థాయిని పరిశీలించారు. ఇప్పటికే తుంగభద్ర డ్యామ్ అధికారులు జిల్లాకు త్రాగు నీటి అవసరాలకు నదీతీరా గ్రామాలకు దహర్తి తీర్చేందుకు నీటిని వదిలినట్టు ఆర్డబ్లీవ్ఎస్ ఏఇ గోనెనాయక్ తెలిపారు.

## ఉపాధ్యాయుల సమస్యల సాధన కోసం నిరసన కార్యక్రమం



**నంద్యాల టౌన్ మేజర్ న్యూస్:** రాష్ట్ర ఫ్యాప్టోనా యకత్వం పిలుపుమేరకు నంద్యాల జిల్లా ప్యాఫ్టొ సంఘం ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ కార్యాలయం దగ్గర పెండింగ్ లో ఉన్న ఆర్థిక బయాలపై నిరసన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర పరిశీలకులుగా హాజరైన ఫ్యాప్టోకార్యవర్గ సభ్యులు జి హృదయ రాజు మాట్లాడుతూ ఎన్నో పోరాటాల ఉద్యమ చరిత్ర ఫ్యాప్టో కు ఉన్నదని ఉద్యోగుల హక్కులను కాలరాసే ఏ ప్రభుత్వానికైన పతనం తప్పదని తెలిపారు అలాగే పెండింగ్లో ఉన్న బకాయిలను ఉద్యోగులకు రావలసిన డిఏ బకాయిలను వెంటనే విడుదల చేయాలని 12వ వేతన సవరణ సంఘాన్ని ఏర్పాటు చేయాలన్నారు ఈ కార్యక్రమంలో జిల్లా ఫ్యాప్టో చైర్మన్ కె.వి .శివయ్య సెక్రటరీ జనరల్ జి .అబ్దుల్ కలాం మరియు జిల్లా ఫ్యాప్టో కార్యవర్గ సభ్యులు వరప్రసాద్ ,మౌలాలి ,నగిరి శ్రీనివాసులు , సుకుమామ కుమారి,కిషోర్, లక్ష్మణ్ నాయక్ ,రవికుమార్,దస్తగిరి భాష ,సుధాకర్ ,ఆజాం బేగ్,రామచంద్రారెడ్డి,మాధవస్వామి,జాకీర్‌హుస్సేన్, భాస్కర్ రెడ్డి,గోపాలకృష్ణ, చంద్రశేఖర్, రత్నపుఎషబ్,సాంబశివుడు ,ఆంజనే యులు పాల్గొన్నారు.ఈ నిరసన కార్యక్రమంలో ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయడం జరిగింది.

## బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవిస్తే చర్యలు

**మైనర్లకు మోటార్ సైకిల్ ఇస్తే తల్లిదండ్రులపై కేసు నమోదు**



సిబ్బందితో మాట్లాడుతున్న ఎస్పీ

**పాములపాడు మేజర్ న్యూస్ :** బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవిస్తే కేసులు నమోదు చేస్తామని జిల్లా ఎస్పీ ఆదిరాజ్ సింగ్ రాణా అన్నారు బుధవారం పాములపాడు పోలీస్ స్టేషన్‌ను ఆకస్మిక తనిఖీ చేశారు స్టేషన్ పరిసర ప్రాంతాలను పరిశీలించి రికార్డులను పరిశీలించారు పెండింగ్‌లో ఉన్న కేసుల వివరాలు ఎస్సై సురేష్ బాబు ను అడిగి తెలుసుకున్నారు ఈ సందర్భంగా ఆయన మైనర్లకు చిన్న పిల్లలకు వాహనాలు ఇస్తే తల్లిదండ్రుల పై కేసు నమోదు చేసి వాహనాలను సీజ్ చేస్తామని హెచ్చరించారు బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవిస్తున్న వారిని డ్రోన్ కెమెరా ద్వారా పట్టుకుంటున్నమని బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించవద్దని సూచించారు. జాతీయ రహదారి పనులు నిర్మాణం జరుగుతున్నాయని ప్రమాదాలు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సిబ్బందికి సూచించారు గత ఏడాది క్రైమ్ రేట్లు తగ్గాయని రౌడీ షీటర్ల పై ప్రత్యేకంగా నిఘ ఉంచామని ఎస్పీ తెలిపారు మండల హెడ్ కోటర్ లో మరియు ఇతర గ్రామాలలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి నిఘా ఉంచామని పోలీసులు కూడా హెల్మెట్లు ధరించి మోటర్ సైకిల్ నడపాలని సూచించారు పోలీస్ స్టేషన్ ఆవరణలో ఉన్న పోలీస్ కోటర్స్ శిథిలావస్థలో ఉన్నాయని జిల్లా ఎస్పీ దృష్టికి సిబ్బంది తీసుకొచ్చారు ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది ఏ ఎస్ ఐ రామేశ్వరరావు, రమణ, అల్లా బకాష్, ఖాజా, రసూల్, శివకుమార్ , తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా భూమా అఖిలప్రియ పుట్టినరోజు వేడుకలు

**అనాధ వృద్ధ శరణాలయంలో వృద్ధులకు అన్నదానం చేస్తున్న టిడిపి నాయకులు**



**చాగలమర్రి ,మేజర్ న్యూస్ :** మండలంలోని వివిధ గ్రామాల్లో ఆళ్లగడ్డ ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ గారి పుట్టినరోజు వేడుకలను టిడిపి నాయకులు కార్యకర్తలు, భూమా అభిమానులు బుధవారం ఘనంగా నిర్వహించారు. స్థానిక కేరళ ఆసుపత్రిలో టిడిపి యూత్ లీడర్ కొలిమి సోను ఆధ్వర్యంలో టిడిపి రాష్ట్ర మైనార్టీ సెల్ ఉపాధ్యక్షులు ఎంఎస్అన్సర్ భాష, కొలిమి హుస్సేన్ వల్లి, డాక్టర్ ఓయూ ప్రకాష్ జార్జి రోగులకు బ్రెడ్లను పంపిణీ చేశారు. అలాగే మండలంలోని నగల పాడు గ్రామ సమీపంలో గల అనాధ వృద్ధ శరణాలయంలో వృద్ధులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం స్థానిక పాత బస్టాండ్ లో కేక్ కోసి శుభాకాంక్షలు తెలుపుకున్నారు.కార్యక్రమంలో టిడిపి నాయకులు మౌలాలి, ముల్లా అజీమ్, జెట్టి నాగరాజు, టైలర్ ఖాదర్, హుస్సేన్ సదాఫ్, హుస్సేన్ పీరా, అర్షద్, సున్ని ,మా భాష, బారిక్ చామల్ మాభాషా, టిడిపి నాయకులు భూమాభిమానులు పాల్గొన్నారు.

## సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలి.. ఎస్ఐ

**-: వడ్డెమాన్ లో సిఎస్ఐ చర్చలో కెమెరాల పరిశీలన**

**-: బ్రాహ్మణ కొట్కూరు ఎస్సై పి.తిరుపాల్**



**నందికొట్కూరు రూరల్ మేజర్ న్యూస్ :** దొంగతనాల నియంత్రణకు గ్రామాలలోని ప్రార్థన మందిరాల వద్ద సంఘం పెద్దలు సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలని బ్రాహ్మణ కొట్కూరు ఎస్ ఐ .తిరుపాలు అన్నారు.జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు బుధవారం మండలం లోని వడ్డెమాను గ్రామంలోని సీఎస్ఐ చర్చి మరియు బ్రాహ్మణ కొట్కూర్ గ్రామంలో ని మసీదులోని సీసీ కెమెరాలను పరిశీలించారు. అనంతరం గ్రామస్తులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా గ్రామస్తులతో అయన మాట్లాడుతూ పట్టణంలో రాత్రుళ్లు దొంగతనాలు జరుగుతున్నాయని, ప్రార్ధన మందిరాలు చర్చి, మసీద్, హిందూ దేవాలయాలలో, ఇతర వ్యాపార సంస్థల వద్ద షాపు లోపల, బయట రోడ్డు కనిపించే విధంగా సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలన్నారు. దీని వల్ల అగంతకులు రెక్కీ నిర్వహిస్తే గుర్తించి దొంగలను త్వరగా గుర్తించవచ్చునన్నారు. అలాగే లైసెన్సు లేని, మైనార్టీ తీరని వారికి బైక్‌లు, మోటారుసైకిళు ఇవ్వరాదన్నారు. ఏదైనా రోడ్డు ప్రమాదం జరిగితే తల్లిదండ్రులపై చర్యలు తప్పవన్నారు. వాహనదారులు తప్పనిసరిగా వాహనానికి సంబంధించిన అన్ని పత్రాలు దగ్గరుంచుకోవాలన్నారు. మద్యం తాగి, సెల్‌ఫోన్ మాట్లాడుతూ వాహనం నడపడం వల్ల ప్రమాదాలు అధికంగా జరుగుతున్నాయన్నారు. ప్రతిఒక్కరూ తప్పనిసరిగా లైసెన్సు పొందాలన్నారు. రోడ్డు ప్రమాదాల నివారణకు హెల్మెట్, సీటు బెల్టు ధరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సిఎస్ఐ సంఘ పెద్దలు, సంఘస్తులు తదితరులు పాల్గొన్నారు.

## టిడిపితోనే పేదల సంక్షేమం సాధ్యం



**గూడూరు మేజర్ న్యూస్ :** టిడిపి ప్రభుత్వం లోని పేదల సంక్షేమం సాధ్యపడుతుందని టిడిపి మండల అధ్యక్షులు సురేష్ పేర్కొన్నారు. బుధవారం మండలంలోని పలు గ్రామాల్లో ఎన్టీఆర్ సామాజిక పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టిడిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే వృద్ధులు వితంతువులు, చేనేత కార్మికుల పింఛను ర. 4 వేలకు పెంచడం జరిగిందన్నారు. అలాగే వికలాంగుల పింఛను రూ. 6 వేలకు పెంచడం జరిగిందన్నారు. గ్రామాల్లో సిసి రోడ్లు డ్రైనేజీ వ్యవస్థల వంటి వాటిని నిర్మించడం జరిగిందన్నారు. ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు రానున్న రోజుల్లో సూపర్ ఫిక్స్ పథకాలను తప్పకుండా అమలు చేసి ప్రజల జీవితాల్లో ఆనందాన్ని ఏర్పాటు చేసిందన్నారు. ఎన్టీఆర్ సామాజిక పింఛన్ల కారణంగా పేదల్లో ఆర్థిక భద్రత ఏర్పడిందని ఆయన తెలిపారు.

## దివ్యాంగులను అగౌరవ పరచవద్దు..

**పెద్దకడుబూరు మేజర్ న్యూస్ :** పెద్దకడుబూర్ మండల కేంద్రంలోని స్థానిక ఎంపీపీఎస్ మెయిన్ స్కూల్ నందు బుధవారం ప్రపంచ అటిజం అవేర్నెస్ డే కార్యాక్రమానికి మండల విద్యాధికారి నెంబరు -1, సువర్ణ సునీలియం. నెంబరు - 2 రామ్మూర్తి లు ఆధ్వర్యంలో జరుపుకోవడం జరిగింది.ఈ కార్యక్రమానికి ఎంపిపి మెయిన్ స్కూల్ఉపాధ్యాయులు నరసింహులు పలువురిని ఉద్దేశించి అయన మాట్లాడుతూ దివ్యాంగులు ఎక్కడ ఉండిననుమ నం గౌరవించవలెనని,అలాగేవారిలోని ఒంటరితనమును పోగొట్టి సమాజంలో ఉన్నతంగా చూడాలని,అధేవిధంగా వారిని అడ్డపేర్లతో పిలవరాదని, వారి అభివృద్ధికి సమాజంలోని ప్రతిఒక్కరు తోడ్పాటు అందివ్వాలని అన్నారు.పిల్లలలో ఆటిజం సమస్యను చిన్న వయసులోనే గుర్తించి సమస్య పరిష్కారం కోసం వైద్యులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, సమాజంలో ని ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు. భవిత సెంటర్ కు వచ్చే విద్యార్థులకు ట్రాన్స్పోర్ట్, స్టైఫండ్, ఎస్కార్ట్, హెూం బేస్డ్ మొదలకు సదుపాయాలు కల్పించడం జరుగు తుండడం, విద్యార్థులు ఈ సౌకర్యాలను సక్రమంగా ఉపయోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మెయిన్ స్కూల్ ఉపాధ్యాయులు కేశవ, మల్లికా బేగం, సహిత ఉపాధ్యాయులు ఎర్రకోట గోపాల్, సుబ్బరాయుడు, విద్యార్థులు ఆయాలు. తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# యువత రాజకీయాల్లోకి రావాలి -ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ

**-తన పుట్టిన రోజున ప్రతి ఏడాది ఒక అనాధను దత్తత తీసుకుంటా**



బహుమతులు అందజేస్తున్న ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ

**ఆళ్లగడ్డ ,మేజర్ న్యూస్ :** యువత రాజకీయాల్లోకి వచ్చి అన్ని రంగాల్లో ముందంజలో ఉండాలని ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ యువతకు పిలుపునిచ్చారు.ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ పుట్టినరోజు సందర్భంగా ఏర్పాటుచేసిన వ్యాస రచన పోటీలలో గెలుపొందిన 15 సంవత్సరాలలోపు పిల్లలకు మొదటి బహుమతి రూ. 20వేలు, 2వ బహుమతిరూ.10వేలు, 3వబహుమతిరూ.5వేలు, 4వ బహుమతి రూ.5వేలు, 15 సంవత్సరాల దాటిని పిల్లలకు మొదటి బహుమతి రూ.20 వేలు, 2వ బహుమతి రూ.10 వేలు, 3వ బహుమతి రూ .5 వేలు,4వ బహుమతి రూ.5 వేలు నగదును ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ బహుమతి ప్రధానం చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ మాట్లాడుతూ వ్యాసరచన పోటీల వల్ల పిల్లల నుండి నేను చాలా తెలుసుకున్నానన్నారు. ఆళ్లగడ్డ అభివృద్ధి గురించి పోటీల్లో పాల్గొ న్న పిల్లలందరూ చాలా బాగా రాసారన్నారు . తన పుట్టినరోజు సందర్భంగా ప్రతి సంవత్సరం తల్లిదండ్రులు లేని ఒక అనాధను దత్తత తీసుకుంటానన్నారు. ఈ సంవత్సరమే కాకుండా ప్రతి సంవత్సరం ఒకరిని దత్తత తీసుకొని వారి బాగోగులు చూసుకుంటానని ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ తెలిపారు. ఈ కార్యక్రమంలో దొర్నిపాడు సిద్ది సత్యం , చింతకుంట రామ శేఖర్ రెడ్డి , కౌన్సిలర్ ఊసేన్ బాష తదితరులు పాల్గొన్నారు.

# వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడే వారిపై ప్రత్యేక నిఘా ఉంచండి

**– సిసి కెమెరాలపై ప్రజలకు అవగాహన కల్పించండి**
**– ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలి**
**– జిల్లా ఎస్పి అధిరాజ్ సింగ్‌రాణా**

**ఆత్మకూరు, మేజర్‌న్యూస్:** చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడే , హిస్టరి సట్లు కలగిన వ్యక్తులపై ప్రత్యేక నిఘా ఉంచి శాంతి భద్రతలను కాపాడాలని జిల్లా ఎస్పి అధిరాజ్ సింగ్ రాణా అన్నారు. బుధవారం ఆత్మకూరు పోలీసు స్టేషన్‌ను నంద్యాల జిల్లా ఎస్పి అధిరాజ్ సింగ్ రాణా ఆక స్మికంగా తనిఖీ చేశారు. ముందుగా స్టేషన్ పరిసరాలను పరిశీలించి వివిధ కేసుల్లో పట్టుబడిన వాహనాల వివరాలు, స్టేషన్‌లో తేదీల వారిగా మోదు చేసిన వివరాలను సిఐ రామును అడిగి తెలుసుకున్నారు. అనంతరం స్టేషన్ లో నమోదైన ముఖ్యమైన కేసులవివరలను అడిగి తెలుసుకొని నేరస్తులకు శిక్షపడేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సందర్భంగా ఎస్పి మాట్లాడుతూ స్టేషన్ పరిధిలో హిస్టరీ సీట్లు, చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులపై ప్రత్యేక నిఘా ఉంచాలన్నారు. సిసి కెమెరాల ఉపయోగాన్ని ప్రజలకు వివరించ సీసి కెమెరాలు ఏర్పాటు చేసుకొనేలా చూడాలన్నారు. ప్రజలు రోడ్డు ప్రమాదాలు, సైబర్ నేరాల బారిన పనడకుండా విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేయాలన్నారు. ఎలాంటి అక్రమ రావాణా జరుగకుండా ట్రాఫిక్ నియంత్రణ చేస్తు ఫ్రెండ్లీ పోలీసింగ్‌పై అవగాహన



రికార్డులను పరిశీలిస్తున్న జిల్లా ఎస్పి అధిరాజ్‌సింగ్ రాణా

కల్పించాలన్నారు. ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికకు వచ్చే ఫిర్యాదులపై సత్వరమే స్పందించి నిర్ణీత గడుపులోగా చట్టపరిధిలో పరిష్కరించాలన్నారు. స్టేషన్‌లో రికార్డులను సక్రమంగా నిర్వహిస్తు ఎప్పటికప్పుడు నవీకరణ చేయాలని ఆదేశించారు. ఎస్పి వెంట డిఎస్పి రామాంజి నాయక్ ఉన్నారు.

# గ్రామ పంచాయతీ అభివృద్ధికి అందరూ సహకరించాలి

**గోనెగండ్ల, మేజర్ న్యూస్ :** గ్రామ పంచాయతీ అభివృద్ధికి అందరు సహకరించాలని మేజర్ పంచాయతీ సర్పంచ్ హైమావతి, కార్యదర్శి సతీష్ కోరారు. బుధవారం గోనెగండ్ల మేజర్ పంచాయతీ కార్యాలయం నందు ఏడాదికి సంబందించిన కమేలా, బండిమెట్ట, వారంపు సంతమార్కెట్ లకు వేళం పాటను పంచాయతీ కార్యదర్శి సతీష్ ఆధ్వర్యంలో నిర్వహించారు. కమేళాను బలిగిరి పిడీ, 33వేలు, బండిమెట్లను బడేసాబ్ రూ. 121లక్షలు, వారంపు సంతమార్కెట్టును



వేలంపాట నిర్వహిస్తున్న మేజర్ పంచాయతీ సర్పంచ్

గంద్రగొడ్డలి శ్రీను రూ.84500 లకు దక్కించుకున్నారు.గత ఏడాది కంటే ఈ ఏడాది పంచాయతీకి వేలం పాటల ద్వార ఆదాయ పెరిగింది. కార్యదర్శి సతీష్, సర్పంచ్ హైమావతి మాట్లాడుతూ పంచాయతీకి ఆదాయం వస్తే గ్రామంలో అభివృద్ధి పనులు చేసేందుకు వీలు కుదురుతుందని అందుకు గాను ప్రతి ఒక్కరు గ్రామ పంచాయతీ ఆదాయం పెరిగేవిధంగా చూడాలని కోరారు.స్థలాల్లో అనుమతి లేకుండా దుకాణాలను ఏర్పాటు చేసుకుంటే వారిపై చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో చంద్రశేఖర్, అనిల్, మలాంగ్ సుబాన్ పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రార్థనా మందిరాల్లో ఉచిత కూలింగ్ మినరల్ వాటర్ ప్లాంట్ ఏర్పాటు



కరపత్రికను ఆవిష్కరిస్తున్న దృశ్యం

**బనగానపల్లెమేజర్,న్యూస్:** బనగానపల్లె పట్టణంలోని ఆలయ ప్రార్థనా మందిరాలకు వచ్చే భక్తుల సౌకర్యార్థం వారి దాహార్థిని తీర్చడానికి ఉచిత కూలింగ్ మినరల్ వాటర్ ప్లాంట్‌ను ఏర్పాటు చేయడానికి నిర్ణయం తీసుకున్నట్లు బనగానపల్లె మాజీ సర్పంచ్ బి.సి రాజారెడ్డి తెలిపారు. బనగానపల్లె పట్టణంలో పెద్ద, మధ్య, చిన్న ప్రార్థనా మందిరాలు 48దాకా ఉన్నాయని ఆయా ప్రాంతాల ప్రార్థనాల మందిరాలకు సంబంధించి కొంత మంది పెద్దలు తనను సంప్రదించి సాగునీటికి ఇబ్బందిగా ఉందని మినరల్ వాటర్‌ప్లాంట్‌ను ఏర్పాటు చేయాలని కోరడం జరిగిందన్నారు. ఈ మేరకు వారి తల్లిదండ్రులు కీ.శే. బి.సి గుర్రెడ్డి, లక్ష్మమ్మ దంపతుల జ్ఞాపకార్థం ఉచిత కూలింగ్ మినరల్ వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేయడానికి నిర్ణయించుకున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో బి.సి కాలనీ మాసుం బాషా ఖాద్రీ, మసీదు పేష్‌మామ్ ఇస్మాయిల్ మియా , మథర్ థెరిస్సా చర్చి పాదర్ బాబురాజ్, ఆంజనేయస్వామి దేవస్థాన పూజారి ఆనందప్రసాద్ శర్మ పాల్గొన్నారు.

# ఉచిత మెడికల్ క్యాంపు మజ్జిగ పంపిణీ

**బనగానపల్లెరూరల్,న్యూస్:** బనగానపల్లె మండల పరిధిలోని నందవరం శ్రీ చౌడేశ్వరీ దేవి అమ్మవారి బ్రహ్మోత్సవాల సందర్భంగా బనగానపల్లె మెడికల్ అసోషియేషన్ వారు నిర్వహించిన ఉచిత మెడికల్ క్యాంపును బొబ్బల రామచంద్రా రెడ్డి నిర్వహించిన ఉచిత మజ్జిగ పంపిణీ కార్యక్రమాలను రోడ్లు మరియు భవనాల శాఖా మంత్రి బి.సి జనార్ధన్ రెడ్డి సతీమణి బి.సి ఇందిరమ్మ ప్రారంభించారు. దేవస్థానానికి వచ్చిన భక్తులకు ఉచితంగా మందులు పంపిణీ చేశారు. అలాగే మజ్జిగ కేంద్రంలో భక్తులకు మజ్జిగను అందించారు. అమ్మవారి సన్నిధిలో పని చేయడం సంతోషంగా ఉందన్నారు. నంద్యాల జిల్లా టీడీపీ పార్టీ వాణిజ్య విభాగం అద్యక్షులు టంగుటూరు శీనయ్య, మల్లారెడ్డి, లాయర్ నాగేందర్ రెడ్డి, నాగరాజు,ఖాదర్,ఫణీంద్ర,ఆనంద్,శేఖర్,షఫివుల్లా పాల్గొన్నారు.




# జిల్లావ్యాప్తంగా 55-శాతం సర్వే పూర్తి



సర్వేను పరిశీలిస్తున్న జిల్లా నోడల్ అధికారి

**చాగలమర్రి ,మేజర్ న్యూస్ :** నంద్యాల జిల్లా వ్యాప్తంగా ఎన్‌సిడి సీడీ సర్వే 55శాతం పూర్తయిందని జిల్లా నోడల్ అధికారి కాంతారావు నాయక్ తెలిపారు. బుధవారం చాగలమర్రి పట్టణంలోని ప్రభుత్వ వైద్యశాలను ఆకస్మికంగా తనిఖీ చేసి వివిధ రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో సర్వే 55 శాతం పూర్తయిందని ఈనెల చివరి కల్లా 100శాతం పూర్తి చేస్తామన్నారు. ఈ సర్వేలో బీపీ షుగర్ తదితర అనుమానిత కేసులను స్థానిక వైద్యశాలలో పరిశీలించి చికిత్సలు చేయడం జరుగుతుందన్నారు.రొమ్ము క్యాన్సర్, నోటి క్యాన్సర్, గర్భాశయ క్యాన్సర్ లాంటివి అనుమానిత కేసులు ఉంటే వారిని స్థానిక వైద్యశాలలోపరిశీలించి నంద్యాలలోని పిఓయుకేంద్రానికి పంపించడం జరుగుతుందన్నారు.అక్కడ మంగళ, గురువారాలలో పరీక్షలు జరిపి క్యాన్సర్ అని నిర్ధారణ అయితే చికిత్స కొనసాగించడం జరుగుతుందన్నారు. అనంతరం పట్టణంలో జరుగుతున్న సర్వేను ఆయన పరిశీలించారు.కార్యక్రమంలో వైద్యులు ఇమ్రాన్, సిహెచ్‌ఓ రమణమ్మ,హెల్త్‌ఎడ్యుకేటర్ వెంకటమ్మ, సూపర్వైజర్ రామలింగారెడ్డి, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# అంగన్వాడీ కేంద్ర భవనానికి ఎట్టకేలకు మోక్షం

**పెద్దకడుబూరు మేజర్ న్యూస్ :** పెద్దకడుబూరు మండల కేంద్రంలోని స్థానిక అంగన్వాడీ కేంద్రభవనం గత ఏడేళ్లుగా నిరుపయోగంగా ఉండడంతో మంత్రాలయం నియోజకవర్గం ఎమ్మెల్యే వై. బాలనాగిరెడ్డి ఎంపిపి శ్రీ విద్య సహకారంతో రూ.5 లక్షల నిధులు మంజూరు చేయడంతో అంగన్వాడీ కేంద్ర భవనంకు ఎట్టికేలకు మోక్షం లభించడంతో పిల్లలు తల్లి దండ్రులు.కాలనివాసులు హర్షం వ్యక్తం చేశారు.ఈ కేంద్రానికి స్వంత భవనం లేకపోవడంతో కొన్నేళ్లుగా అద్దె భవనాల్లో కొనసాగుతుండేదని కాలనీ వాసులు తెలిపారు. అలాగే పిల్లలు బాలింతలు. గర్భిణులు పౌష్టికాహారం సక్రమంగా అందక అనేక ఇబ్బందులు పడుతుండేవారని చెప్పారు. అధేవిధంగా పిల్లలు కూడా అనేక ఇక్కట్లుకు ఎదుర్కొనేవారని చెప్పారు.అయితే ఎట్టికేలకు అంగన్వాడీ భవనం నిర్మాణం పనులు చురుగ్గా సాగుతున్నాయి. భవనం త్వరలో పూర్తి చేసి ఐసిడిఎస్ అధికారులకు అప్పగించేటట్లు చేస్తామని కంట్రాక్టర్ అనిల్ విలేకరులకు తెలిపారు.

# నాటుసారా తయారీ విక్రేత అరెస్టు

**కృష్ణగిరి,మేజర్‌న్యూస్ :** నాటుసారా విక్రేతను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు కృష్ణగిరి ఎస్సై కె.మల్లికార్జున తెలిపారు.మండల పరిధిలోని చిట్యాల గ్రామానికి చెందిన అడవి రంగన్న సమీపంలోని వంకలో తాటి చెట్ల మధ్యన నాటుసారా కచాతున్నాడన్న సమాచారం మేరకు దాడులు నిర్వహించి 50 లీటర్ల నాటుసారా ఊటను ధ్వంసం చేశామని ఆయన తెలిపారు.అలాగే అడవి రంగన్న నుండి 10 లీటర్ల నాటుసారాను స్వాధీనం చేసుకొని అరెస్టు చే సి రిమాండ్‌కు తరలించామని ఎస్సై పేర్కొన్నారు.

# ఏబీవీపీ ఆధ్వర్యంలో ఉచితంగా పాలిటెక్నిక్ కోచింగ్

**పత్తికొండ ,మేజర్ న్యూస్ :** అఖిలభారత విద్యార్థి ఫెడరేషన్ ఆధ్వర్యంలో ఉచితంగా పాలిటెక్నిక్ కోచింగ్ సెంటర్ నిర్వహించబడునని ఏబీవీపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆవుల పవన్ కళ్యాణ్ పేర్కొన్నారు బుధవారం ఆయన మాట్లాడుతూ గ్రామీణ నిరుపేద విద్యార్థుల కోసం ఉచితంగా పాలిటెక్నిక్ కోచింగ్ స్థానిక వైష్ణవి కళాశాలలో నిర్వహించబడుతున్నట్లు తెలిపారు.అధ్యాపకులచే విద్యాబోధన ఉంటుందన్నారు పదవ తరగతి పాసైన విద్యార్థులు ఉన్నత చదువులకు వెళ్లడానికి మంచి అవకాశం అని ఈ అవకాశాన్ని విద్యార్థిని విద్యార్థులు సద్వినియోగపరుచుకోవాలని తెలిపారు కోచింగ్ లో విద్యార్థులకు మెటీరియల్ ఇవ్వబడనని తెలిపారు. ఈ కార్యక్రమంలో అశోకు దేవనాథ్ పాల్గొన్నారు సంప్రదించవలసిన ఫోన్ నెంబర్లు 6301641351, 7993695142, 9493570908.

## స్పోర్ట్స్ కోచింగ్‌లో ఆరు వారాల సర్టిఫికెట్ కోర్సు ఆన్లైన్ ధరఖాస్తుల ఆహ్వానం



**నంద్యాల టౌన్ మేజర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ రాష్ట్ర క్రీడా అధికార సంస్థ ఆదేశాల మేరకు నంద్యాల జిల్లాలోనిఆసక్తి గల క్రీడాకారులు స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా వారు నిర్వహించే ఆరు వారాల సర్టిఫికెట్ కోర్స్ 2025 గాను మాస్ స్పోర్ట్స్ పార్టిసిపేషన్ ప్రోగ్రామ్‌కింద స్పోర్ట్స్ కోచింగ్ సిక్స్ వీక్స్ సర్టిఫికెట్ కోర్సులో ప్రవేశానికి అర్హత కలిగిన అభ్యర్థుల నుండి ఆన్లైన్ దరఖాస్తులను ఆహ్వానిస్తుంది. ఈ కోర్సు మే 6 నుండిజూలై 2, 2025 వరకు నిర్వహిస్తున్నట్లుఈ కోర్సు పై ఆసక్తి గల అభ్యర్థులు https://www.6wcc.nsnis.in వెబ్ సైట్‌లో ఆన్ లైన్ ద్వారా ఈ నెల 14వ తేదీలోపు దరఖాస్తు చేసుకొనవలెనని జిల్లా క్రీడాభివృద్ధి అధికారి ఎంఎన్‌వి రాజు తెలిపారు. ఇతర వివరాల కొరకు నంద్యాల జిల్లా క్రీడా ప్రాధికార సంస్థ 8712622576 సంప్రదించాలని కోరారు.

## బాధిత కుటుంబాలకు రూ.22.58 లక్షల చెక్కులు పంపిణీ

**ఆళ్లగడ్డ, మేజర్ న్యూస్ :** ఆళ్లగడ్డ ఎమ్మెల్యే భూమా అఖిలప్రియబుధవారం బాధిత కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను పంపిణీ చేశారు. ఎమ్మెల్యే చంద్రు మీదుగా ఆళ్లగడ్డ నియోజకవర్గంలోని 22 మందికి రూ.22.58 లక్షల విలువ గల చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా బాధిత కుటుంబ సభ్యులు ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ కు, ముఖ్యమం త్రి నారా చంద్రబాబునాయుడులకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు బద్రి సుధాకర్ రెడ్డి, రామకృష్ణారెడ్డి, కాటంరెడ్డి శ్రీకాంత్ రెడ్డి, సిద్ధి సత్యం, పుల్లయ్య తదితరులు పాల్గొన్నారు.



చెక్కులు అందజేస్తున్న దృశ్యం

## ప్రజా సమస్యలు సత్వరమే పరిష్కరిస్తాం

**– పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరితరెడ్డి**



ప్రజా సమస్యలు తెలుసుకుంటున్న ఎమ్మెల్యే గౌరు చరితరెడ్డి

**కల్లూరు, మేజర్‌న్యూస్ :** గ్రీవెన్సీలో వచ్చిన ప్రజా సమస్యలను సత్వరమే పరిష్కరిస్తామని పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరిత రెడ్డి అన్నారు. బుధవారం మాదవినగర్‌లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నందు నిర్వహించిన గ్రీవెన్స్ కార్యక్రమంలో కల్లూరు అర్బన్ పరిధిలోని 16వార్డుల నుండి తరలివచ్చిన వివిధ వర్గాల ప్రజా సమస్యలపై వినతిపత్రాలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజల నుండి వచ్చిన అర్జీలను సకాలంలో పరిష్కరించేందుకు కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి జిల్లాల టిడిపి సీనియర్ నాయకులు నందికోట్కూరు నియోజకవర్గ టిడిపి ఇంచార్జ్ గౌరు వెంకటరెడ్డి, మాజీ మార్కెట్‌యార్డు చైర్మన్ కల్లూరు అర్బన్ పెరుగు పురుషోత్తంరెడ్డి, తెలుగు యువత రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రబాకర్ యాదవ్, వాణిజ్య విబాగం అధ్యక్షుడు బ్రాహ్మణ పల్లె నాగిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# పొగాకు రైతు కంట కన్నీరు..!



సంఘటనా స్థలాన్ని పరిశీలిస్తున్న ఎస్ఐ జగన్‌మోహన్

- పంట చేతికందే సమయంలో అగ్నికి ఆహుతి
- కౌలురైతు కన్నీటి పర్యంతం
- 4 ఎకరాల్లో పొగాకు పంట సాగు
- రూ.6 లక్షల నుంచి రూ.8లక్షల మేర పంట నష్టం

**బండిఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** తమ పంట చేతికి వస్తే చేసిన అప్పులు తీరుతాయని ఆశ పడ్డ కౌలు రైతుకు తమ ఆశలన్నీ అగ్నికి ఆహుతి అయ్యాయి. వివరాల్లోకి వెళ్తే.. బండిఆత్మకూరు మండలం సంతజూటూరు గ్రామానికి చెందిన దూదేకుల అబ్దుల్లా 4 ఎకరాల పొలాన్ని కౌలుకు తీసుకొని పొగాకు పంట సాగు చేశారు. గత సెప్టెంబర్ నెలలో పొగాకు పంటను సాగు చేసి పంట చివరి దశ చేరిన తరువాత 2500 పొగాకు తాళ్ళను పొగాకు షెడ్డులో ఏర్పాటు చేశారు. బుధవారం సాయంత్రం పొగాకును మార్కెట్‌కు తరలించేందుకు ఏర్పాట్లకు సమయత్తమయ్యారు. అంతలోనే ప్రమాదవ శాత్తు బుధవారం ఉదయం పొగాకు షెడ్డు మొత్తం అగ్ని ప్రమాదానికి గురైంది. గమనించిన మిగతా చుట్టు పక్కల పొగాకు షెడ్ల యజమానులు, కూలీలందరూ మంటలను ఆర్పేందుకు ప్రయత్నం చేశారు. అంతేకాకుండా ఫైర్ ఇంజన్ ద్వారా కూడా మంటలను అదుపు చేసేందుకు ప్రయత్నం చేసినప్పటికి అప్పటికే పొగాకు కాలి బూడిదైపోయింది. దాదాపు రూ.6 లక్షల నుంచి రూ.8 లక్షల మేర పంట నష్టం వాటిల్లిందని రైతు అబ్దుల్లా మేజర్ న్యూస్‌కు తెలుపుతూ కన్నీటి పర్యంతమయ్యారు. విషయం తెలుసుకున్న తహసీల్దార్ పద్మావతి తమ సిబ్బంది ద్వారా ప్రమాదం గురించి వివరాలు సేకరించారు. బండిఆత్మకూరు స్టేషన్ హౌస్ ఆఫీసర్ జగన్‌మోహన్ సంఘటనా స్థలానికి చేరుకొని అగ్ని ప్రమాదం గురించి ఆరాతీసి రైతు అబ్దుల్లాకు ధైర్యం ఇచ్చారు.



ఫైర్ ఇంజన్ ద్వారా మంటలను ఆర్పుతున్న దృశ్యం

# రెవెన్యూ అంశాలపై ప్రత్యేక దృష్టి సారించండి : కలెక్టర్

**నంద్యాల కల్చరల్, మేజర్‌న్యూస్ :** ఫ్రీ హోల్డ్ భూములు, రీ సర్వే, 22ఏ, జాతీయ రహదారుల భూసేకరణ తదితర రెవెన్యూకు సంబంధించిన అంశాలపై ప్రత్యేక దృష్టి సారించి నాణ్యతతో పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ రెవెన్యూ అధికారులను ఆదేశించారు. బుధవారం జూమ్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జాయింట్ కలెక్టర్ విష్ణుచరణ్‌తో కలిసి ఆర్డీవోలు, మండల తహశీల్దార్లతో సమీక్ష నిర్వహించారు. ఈసందర్భంగా జిల్లా కలెక్టర్ రాజకుమారి మాట్లాడుతూ ఫ్రీ హోల్డ్ భూములు, రీ సర్వే, 22ఏ జాతీయ రహదారుల భూసేకరణ తదితర రెవెన్యకు సంబంధించిన అంశాలపై ప్రత్యేక దృష్టి సారించి నాణ్యతతో పరిష్కరించాలన్నారు. ఫ్రీ హోల్డ్ భూములకు



రెవెన్యూ అధికారుల సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ రాజకుమారి, జాయింట్ కలెక్టర్ విష్ణుచరణ్

సంబంధించి కొత్తగా వస్తున్న అసైన్‌మెంట్ ఉత్తమ వీఆర్వోలు, సర్వేయర్లు, సంబంధిత సిబ్బందితో జిల్లా, మండల స్థాయిలో వర్క్‌షాప్స్ నిర్వహించేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఇంటిగ్రేటెడ్ రెన్యువబుల్ ప్రాజెక్టులకు సంబంధించి పెండింగ్ ఉన్న సమస్యలను పరిష్కరించాలన్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో ఎండ తీవ్రత ఎక్కువగా ఉన్న నేపథ్యంలో ప్రధాన కూడళ్ళల్లో చలువ పందిళ్లు, తాగునీరు ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలన్నారు. ప్రత్యుత్తరాలన్నీ కూడా ఈ ఆఫీసులోనే జరిగేలా చూడాలన్నారు. కుసుమ్, కంప్రెస్డ్, బయోగ్యాస్ ప్లాంట్‌కు సంబంధించి పెండింగ్‌లో ఉన్న స్థల సేకరణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. వాట్సాప్ గవర్నెన్స్ ద్వారా రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న పౌర సేవలను ప్రజలు పూర్తి స్థాయిలో సద్వినియోగం చేసుకొనేలా చర్యలు తీసుకోవాలన్నారు. డీఆర్వో రామునాయక్, ఎఓ రవికుమార్, కలెక్టరేట్ సెక్షన్ సూపరింటెండెంట్‌లు పాల్గొన్నారు.

## డ్రైనేజీ నిర్మాణ పనులను పరిశీలించిన మంత్రి బి.సి

**బనగానపల్లెమేజర్,న్యూస్:** బనగానపల్లె పట్టణంలోని కొత్తగా నిర్మిస్తున్న డ్రైనేజి నిర్మాణ పనులను బుధవారంనాడు రాష్ట్ర రోడ్లు భవనాల శాఖా మంత్రి బి.సి జనార్ధన్ రెడ్డి పరిశీలించారు. జుర్రేరువాగు సుందరీకరణ పనులను జరుగుతున్న తీరుపై మంత్రి అధికారులను ఆరా తీశారు. జుర్రేరు వాగులో మురికి నీరు కలవకుండా ప్రత్యామ్నాయంగా కొత్తగా నిర్మిస్తున్న డ్రైనేజి నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులకు మంత్రి ఆదేశించారు. జుర్రేరు వాగు సమీపంలో దాదాపుగా 50మందికి పైగా కార్పెంటర్ కుటుంబాలు నివశిస్తున్నాయని సుందరీకరణ పనులకు పూర్తి సహకారిం అందిస్తామని వారు మంత్రి బి.సికి తెలిపారు. కార్పెంటర్లు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి ఈ నిర్ణయాన్ని తీసుకున్నారు. ఇందుకు ప్రత్యామ్నాయంగా తమకు ఇండ్ల స్థలాలు కేటాయించాలని మంత్రి బి.సి జనార్ధన్ రెడ్డి దృష్టికి తీసుకురాగా వారు సానుకూలంగా స్పందించారు.



## యుపిహెచ్‌సిని తనిఖీ చేసిన డిఎంఅండ్‌హెచ్‌ఓ శాంతికళ



తనిఖీ చేస్తున్న డిఎంఅండ్‌హెచ్‌ఓ

**కర్నూలు క్రైం, మేజర్ న్యూస్ :** నగరంలోని షరీన్ నగర్‌లో ఉన్న అర్బ న్ పిహెచ్‌సి సెంటర్‌ను జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధి కారి పి శాంతికళ ఆకస్మికంగా తనిఖీ చేశారు. బుధవారం స్థానిక షరీన్ నగర్ ప్రాంతంలో ఉన్న అర్బన్ హెల్త్ సెంటర్‌లో ల్యాబ్, స్కానింగ్ సెంటర్లను ఆమె తనిఖీ చేశారు. అందుకు సంబంధించిన వ్యాక్సిన్ నిల్వను, రికార్డులను తనిఖీ చేసి రిపోర్టులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతిరోజు కనీసం వందమందికి ఓపి సేవలు అందించి ఆ వివరాలను డాక్టర్ కేర్ పోర్టల్ నందలి ఎలక్ట్రానిక్ హెల్త్ రికార్డు నందు అప్‌లోడ్ చేయాలని ఆదేశించారు. ప్రస్తుత వాతావరణంలో వస్తున్న మార్పుల వల్ల ఉష్ణోగ్రతల పెరుగుదల వల్ల ప్రజలు వడదెబ్బకు గురయ్యే అవకాశం ఉన్నందున కేంద్రానికి వచ్చే వారికి నివారణ చర్యలు గురించి అవగాహన కల్పించాలన్నారు. ప్రతిఒక్కరికి నివారణలో భాగంగా ఓఆర్ఎస్ ద్రావణం యొక్క ప్రాముఖ్యత గురించి వివరించారన్నారు. అనంతరం 71వ సచివాలయం నందు జరుగుతున్న వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమాన్ని శాంతి కళ పరిశీలించి గర్భిణిస్రీలు, పిల్లలకు సంబంధించిన వ్యాక్సినేషన్, రికార్డులు, రిపోర్టులు పరిశీలించారు. ఈ కార్యక్రమంలో డిపిఎంఓ డాక్టర్ ఉమ,డాక్టర్ పర్వీన్ తబ్సుం, డిపిఓ విజయరాజు, పర్యవేక్షకులు పద్మావతి తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ రేషన్ రవాణాపై కొనసాగుతున్న విజిలెన్స్, సివిల్ సప్లయ్ దాడులు

**:– సస్పెండ్ అయిన వారికే షాపులు కేటాయించడం శోచనీయం**



ఎండియు వాహనాన్ని తనిఖీ చేస్తున్న సివిల్ సప్లయ్ అధికారులు

**కర్నూలు క్రైం, మేజర్‌న్యూస్ :** నగరంలోని వివిధ రేషన్ షాపులపై విజిలెన్స్ అండ్ సివిల్ సప్లయ్ అధికారులు నిత్యం దాడులు కొనసాగిస్తూనే ఉన్నారు. విజిలెన్స్ అండ్ సివిల్ సప్లయ్ అధికారుల దాడులతో బెంబేలెత్తిన రేషన్ షాపు డీలర్లు, ఎండియులు పరారవుతుండడం గమనార్హం. 2వ తేదీ వచ్చినా కొంతమంది ఎండియు ఆపరేటర్లు 10(రేషన్ కార్డులు)మందికి కూడా బియ్యం పంపిణీ చేయకపోవడం శోచనీయం. సివిల్ సప్లయ్‌కు సంబంధించిన అధికారి జెసి ఈ అక్రమ రవాణాపై ప్రత్యేక నిఘా ఉంచడంలో కొంత జాప్యం జరగడం వలనే డీలర్లు, ఎండియులు ఆడిందే ఆటగా పాడిందే పాటగా తయారైంది. ఇప్పటికైనా ఈ దాడుల్లో పట్టుబడిన వారిని సస్పెండ్ చేయకుండ మళ్లీ వారికే షాపులు అప్పజెప్పడం వారినే ఎండియులుగా కొనసాగించడంపై ప్రత్యేక దృష్టి సారించాలని ప్రజలు కోరుకుంటున్నారు. బుధవారం విజిలెన్స్ సిఐ పవన్, జిల్లా సివిల్ సప్లయ్ అధికారి రాజా రఘువీర్‌ల ఆద్వర్యంలో నగరంలో రెండు రేషన్ షాపులు, ముగ్గురు ఎండియు ఆపరేటర్ల వాహనాలపై దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో 11వ నెంబర్ ఎండియు ఆపరేటర్ సాయి మహేష్ వద్ద 539కేజీల బియ్యం తక్కువగా ఉన్నాయని, 164ప్యాకెట్ల చక్కెర తక్కువగా ఉన్నందున అతనిపై 6ఎ కేసు నమోదు చేశామన్నారు. అదేవిధంగా కొత్త బస్టాండ్ వద్దనున్న 113వ నంబర్ రేషన్ షాప్‌పై దాడులు నిర్వహించగా షాపులో ఉండాల్సిన 86సంచుల బియ్యం(43 క్వింటాళ్లు) తక్కువగా ఉన్నందున షాపు యజమానిపై కూడా కేసు నమోదు 6ఎ కేసు నమోదు చేశామన్నారు. ఈ దాడులు నిరంతరం కొనసాగుతూనే ఉంటాయన్నారు. ఏఎస్ఓ రా మాంజ నేయ రెడ్డి, ఫుడ్ ఇన్‌స్పెక్టర్ రాజ శేఖర్‌రెడ్డి, విజిలెన్స్ అధికారులు పాల్గొన్నారు.



షాపును తనిఖీ చేస్తున్న విజిలెన్స్, సివిల్ సప్లయ్ అధికారులు